జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 14 సంచిక 322 విశాఖపట్నం | శనివారం 07 ఆగష్టు 2021 | 8 పేజీలు | వెల : 5.00

## సీబీఐపై సీజేఐ జస్టిస్ రమణ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర దర్యాప్తు సంస్థ, ఇంటెలిజెన్స్ బ్యూరోల వ్యవహార శైలిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తమకు బెదిరింపులు వస్తున్నాయని జడ్జీలు ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయ వ్యవస్థకు ఈ సంస్థలు సహకరించడం లేదని దుయ్యబట్టింది. గ్యాంగ్‌స్టర్లు, హై ప్రొఫైల్ వ్యక్తుల ప్రమేయంగల కేసులను విచారించే న్యాయమూర్తులు అనేక సందర్భాల్లో మానసికంగా వేధింపులకు గురవుతున్నారని పేర్కొంది. సీబీఐ, ఐబీలకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం ఉండటం లేదని మండిపడింది. సీబీఐ వైఖరి యథాతథంగా కొనసాగుతోందని న్యాయ వ్యవస్థకు ఎటువంటి సహాయం అందడం లేదని వ్యాఖ్యానించింది. జార్ఖండ్‌లోని ధన్‌బాద్ జడ్జి ఉత్తమ్ ఆనంద్ హత్యకు గురైన కేసుపై విచారణ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ ఎన్‌వీ రమణ శుక్రవారం మాట్లాడుతూ, గ్యాంగ్‌స్టర్లు, హై ప్రొఫైల్ వ్యక్తులు నిందితులుగా ఉన్న కేసులు మన దేశంలో చాలా ఉన్నాయన్నారు. (మిగతా 2లో..)

# కేబినెట్ ఆమోదించిన అంశాలు ఇవే..



అమరావతి,ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆగస్టులో అమలు చేయనున్న నవరత్నాల పథకాలతో పాటు పలు అంశాల అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దానిలో భాగంగా 2021-22 ఏడాది వైఎస్ఆర్ నేతన్న నేస్తం అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సొంత మగ్గంపై నేసే కార్మిక కుటుంబాలకు 24 వేల రూపాయల చొప్పున ఆర్థికసాయం ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను బడ్జెట్‌లో రూ.199 కోట్లు కేటాయించినట్లు మంత్రి పేర్ని నాని తెలిపారు. అగ్రిగోల్డ్ బాధితులకు పరిహారం చెల్లింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 20 వేల రూపాయల డిపాజిట్‌దారులకు ఆగస్టు 24న పరిహారం పంపిణీ చేయడానికి అంగీకరించింది. ఈ క్రమంలో ప్రభుత్వం 4 లక్షల మందికి సుమారు రూ.500 కోట్లు ఇవ్వనుంది. రూ.10 వేలలోపు 3.4 లక్షలమంది డిపాజిట్‌దారులకు ఇప్పటికే పంపిణీ చేసింది.

**కేబినెట్ ఆమోదించిన అంశాలు ఇవే..**

క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) కార్యక్రమానికి కేబినెట్ ఆమోదం.
జగనన్న స్వచ్ఛ సంకల్పం కింద..
అర్బన్, రూరల్ ప్రాంతాల్లో 100 రోజులపాటు చైతన్య కార్యక్రమాలు.
ఇంటింటికీ చెత్త సేకరణ విధానం, పూర్తి శాస్త్రీయ పద్ధతుల్లో వ్యర్థాల నిర్వహణ.
రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు.
ఇకపై కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ.
అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాల్లోని ఆక్రమణల క్రమబద్ధీకరణ.
అనధికారికంగా ఏర్పాటు చేసుకున్న ఆవాసాల క్రమబద్ధీకరణకు ఆమోదం.
1977నాటి ఏపీ అసైన్డ్, భూముల చట్టం.. చట్టసవరణకు కేబినెట్ ఆమోదం.
మచిలీపట్నం పోర్టు నిర్మాణం కోసం రివైజ్డ్ డీపీఆర్‌కు కేబినెట్ ఆమోదం.
శ్రీకాకుళం జిల్లా భావనపాడు పోర్ట్ రివైజ్డ్ డీపీఆర్‌కు మంత్రివర్గం ఆమోదం. (మిగతా 2లో..)



## జగన్‌ను కలిసిన పీవీ సింధు

**కాంస్యం సాధించిన సింధును అభినందించిన సీఎం**

అమరావతి,ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఒలింపిక్స్ కాంస్య పతక విజేత పీవీ సింధు శుక్రవారం కలిశారు. ఒలింపిక్స్‌లో కాంస్యం సాధించిన సింధును సీఎం అభినందించారు. ఈ సందర్భంగా ఆమెను సీఎం వైఎస్ జగన్ సత్కరించారు. మీ ఆశీర్వాదంతో కాంస్యం సాధించానని సీఎం జగన్‌తో సింధు అన్నారు. దేవుడి దయతో మంచి ప్రతిభ చూపారని సీఎం అభినందించారు. విశాఖలో వెంటనే అకాడమీని ప్రారంభించాలన్నారు. రాష్ట్రం నుంచి మరింత మంది సింధులు తయారు కావాలని సీఎం ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున సింధుకు రూ.30 లక్షల నగదును అధికారులు అందించారు.

**సీఎం వైఎస్ జగన్‌ను కలవడం ఆనందంగా ఉంది..**

ఈ సందర్భంగా పీవీ సింధు మీడియాతో మాట్లాడుతూ, సీఎం వైఎస్ జగన్‌ను కలవడం ఆనందంగా ఉందన్నారు. (మిగతా 2లో..)

# టెన్త్ మార్కుల మెమోలు విడుదల




అమరావతి,ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ శుక్రవారం పదో తరగతి ఫలితాలు, మార్కుల మెమోలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రేడ్లు కావాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారని, హైపవర్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా.. విద్యార్థుల ప్రతిభ ఆధారంగా గ్రేడ్లు కేటాయించామని తెలిపారు. రెండు విద్యాసంవత్సరాలకు సంబంధించి గ్రేడ్లు ప్రకటించామన్నారు. ఏ విద్యార్థికీ నష్టం కలగకుండా చర్యలు తీసుకున్నామని, భవిష్యత్‌లో విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. 2020-21 ఫలితాలు, గ్రేడ్‌లతో పాటు 2019-20 గ్రేడ్‌లు కూడా ప్రకటించారు. కాగా, గ్రేడ్ల విధానంలో విద్యార్థుల ఉత్తీర్ణతను ప్రకటించారు. 2019-20 విద్యార్థులు రాసిన మూడు ఫార్మేటివ్ పరీక్షల మార్కులకు 50 శాతం వెయిటేజీ, ఒక సమ్మేటివ్ పరీక్ష మార్కులకు 50 శాతం వెయిటేజీ ఇచ్చారు. మొత్తం 100 మార్కులుగా పరిగణనలోకి తీసుకుని గ్రేడ్ ఇచ్చారు. అన్ని సబ్జెక్టులకు ఇదే విధానం అనుసరించారు. వొకేషనల్ కోర్సుల విద్యార్థులకు కూడా ఇదే విధానం. 2017, 2018, 2019 సంవత్సరాల్లో ఫెయిలై ఆ తరువాత పరీక్షలకు హాజరైనవారికి వారి ఇంటర్నల్ మార్కులను పరిగణనలోకి తీసుకున్నారు. 20 అంతర్గత మార్కులను 5తో రెట్టింపుచేసి 100 మార్కులుగా పరిగణించి గ్రేడ్ ఇచ్చారు.



## పతకం దిశగా భారత గోల్ఫర్..
## చరిత్రకు అడుగు దూరంలో..

టోక్యో,ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: ఒలింపిక్స్‌లో భారత గోల్ఫ్ క్రీడాకారిణి అదితి అశోక్ ఎవరూ ఊహించని విధంగా పతకం సాధించే దిశగా దూసుకెళ్తోంది. తాజాగా ఆమె ఫైనల్‌కు చేరింది. మూడు రౌండ్లు ముగిసేసరి అదితి రెండో స్థానంలో నిలిచింది. అసలు ఈ విభాగంలో భారత్ రాణించడం కూడా ఇదే తొలిసారి. శుక్రవారం మహిళల వ్యక్తిగత స్ట్రోక్ ప్లే రౌండ్ 3లో రెండో స్థానంలో నిలిచిన అదితికి ఈ ఈవెంట్?లో రజతం సాధించే అవకాశముంది. 60 మంది పోటీపడుతున్న ఈ క్రీడలో మూడో రౌండ్ ముగిసేసరికి . (మిగతా 2లో..)




# నాకు మాతృత్వ మాధుర్యాన్ని ప్రసాదించరూ....

## మా ఆయనకు బెయిలివ్వండి
## మహిళ ధర్మపోరాటం.. సందిగ్ధంలో హైకోర్టు

**చిన్ అనే యువకుడు మరో ముగ్గురు మిత్రులతో కలిసి ఒక మైనర్ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ కేసుపై విచారణ జరిపిన కోర్టు సచిన్‌కు 20 ఏళ్ల జైలుశిక్ష విధించింది. ఇప్పుడు అతనికి షార్ట్ టర్మ్ బెయిల్ ఇవ్వాలంటూ అతని భార్య కోర్టుకెక్కింది.**



ఉత్తరాఖండ్ 6ఆగస్టు ప్రజా పాలన ప్రతినిధి :వివాహమైన ప్రతి స్త్రీకి 'అమ్మ' అని పిలిపించుకోవాలని ఉంటుంది. ఆ పిలుపులోని మాధుర్యాన్ని మనసారా ఆస్వాదించాలని తహతహలాడుతుంది. కానీ అవకాశం కళ్లముందే చేజారేలా కనిపిస్తే ఊరుకుంటుందా?... దానికోసం ఎన్ని పోరాటాలైనా చేస్తుంది. ఇలాగ ఉత్తరాఖండ్‌కు చెందిన ఒక యువతికి ఆ అదృష్టం దూరమైంది. భర్త చేసిన ఒక నీచమైన పని వల్ల అతను భార్యకు దూరమై జైల్లో ఊచలు లెక్కపెడుతున్నాడు. దీంతో అమ్మతనానికి దూరమైన ఆ యువతి తనకు న్యాయం చేయాలంటూ ఏకంగా రాష్ట్ర హైకోర్టునే ఆశ్రయించింది.వివరాల్లోకి వెళ్తే... ఉత్తరాఖండ్‌కు చెందిన సచిన్ అనే యువకుడు తన ముగ్గురు ఫ్రెండ్స్‌తో కలిసి ఓ మైనర్ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ కేసుపై విచారణ జరిపిన కోర్టు సచిన్‌తో పాటు మిగిలిన దోషులకు 20 ఏళ్ల జైలుశిక్ష విధించింది. అయితే తన భర్తకు షార్ట్ టర్మ్ బెయిల్ ఇవ్వాలంటూ అతడి భార్య హైకోర్టును ఆశ్రయించడం హాట్‌టాపిక్‌గా మారింది.తనకు మాతృత్వంలోని మాధుర్యం తెలుసుకోవాలని ఉందని, ఇది భార్యగా తన హక్కు అని తన పిటిషన్‌లో పేర్కొంది. తన భర్తకు కొంతకాలం బెయిల్ ఇస్తే తాను గర్భం దాల్చేందుకు అవకాశం ఉంటుందని వేడుకుంది. అయితే ఎన్నడూ ఊహించని ఇలాంటి పిటిషన్‌తోహొఉత్తరాఖండ్‌హొహైకోర్టుకు అనేక ధర్మసందేహాలు కలిగాయి. దీంతో తమకు సలహా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. అత్యాచారం కేసులో దోషిగా నిరూపణై జైలుశిక్ష అనుభవిస్తున్న వ్యక్తి బెయిల్ ఇవ్వొచ్చా?.. ఈమె 'భార్యగా నా హక్కు' అంటూ కోర్టుకెక్కింది. ఆమె హక్కులను గౌరవించి అతనికి బెయిల్ ఇస్తే వారికి కలిగే సంతానం కూడా వచ్చి 'బిడ్డలుగా మా హక్కు' అనే అవకాశం ఉంది కదా.. అని హైకోర్టు అభిప్రాయపడింది. పైగా తండ్రి లేని బిడ్డను తల్లి ఒక్కతే పోషించడం చాలా కష్టమైన విషయం, ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు కనడం కోసమే నిందితుడికి బెయిల్ ఇవ్వడం సబబేనా? అని కూడా ధర్మాసనం ఆలోచిస్తోంది. అలాగే తండ్రి లేకుండా పెరిగే బిడ్డల మానసిక ఆరోగ్యం దెబ్బతిన ప్రమాదం కూడా ఉందని కోర్టు అభిప్రాయపడిది. ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో సరిగా తెలియడం లేదని పేర్కొంది. గతంలో ఇలాంటి కేసులేమైనా అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, కెనడా వంటి దేశాల్లో నమోదయ్యాయా?, ఒకవేళ నమోదైతే అక్కడి కోర్టులు ఎలాంటి తీర్పులిచ్చాయి?.. అన్న వివరాలతో తమకు నివేదిక సమర్పించాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ విషయంలో అభిప్రాయాన్ని కూడా తెలపాలని ప్రభుత్వాన్ని కోరింది.

# ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే వారి, ఉడత ఊపులకు బెదరాల్సిన అవసరం లేదు

**– వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్**
**– నమ్మి ఓట్లేసి గెలిపించిన ప్రజలకు జవాబు దారీగా ఉండండి**
**– వైఎస్సార్ సీపీ ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేయాలి**






చీరాల(ఒంగోలు) ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: : నమ్మి ఓట్లు వేసి, గెలిపించిన ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే వారిని,నభ్యత,నంస్కారం లేకుండా,మాట్లాడే వారిమాటలను పట్టించుకోవాల్సిన అవసరం అసలేలేదని, వైఎస్ఆర్కాంగ్రెస్పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు.చీరాల పట్టణం 26వవార్డు కౌన్సిలర్ ఉప్పుటూరి శోభనారెడ్డి నివాసం వద్ద జరిగిన, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల, వైసిపినేతల ఆత్మీయసమావేశానికి, చీరాల నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాననభ్యులు ఆమంచి కృష్ణమోహన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు, ఓట్లేసి గెలిపించిన ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు, పట్టణ అభివృద్ధికి కౌన్సిలర్లు తమ తమ పాత్ర పోషించాలి అని సూచించారు. అలాగే ముఖ్యమంత్రి జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు, నవరత్నాలు అర్హులైన అందరికీ అందుతున్నాయో, లేదో, గమనిస్తూ వారికి అందేలా చూడాలన్నారు. తొలుత మాజీఎమ్మెల్యే ఆమంచికి, మహిళలు మంగళ హారతులు పట్టి, స్వాగతం పలికారు. పలువురు ఆమంచికి, మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛాలుఅందజేసి,శాలువాలుకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆమంచితో పాటు, ఎఎంసి చైర్మన్ మార్పు గ్రెగోరి, మున్సిపల్ మాజీ చైర్మన్ మోదడుగురమేష్బాబు, వైకాపా కౌన్సిలర్లు సల్లూరి సత్యానందం, దాసరి శ్రీను,గాజుల ప్రశాంతి, పండ్లూరి శిరీషా, యాతం జ్యోతి,షేక్ షాహిదా,శోభారాణి, యండ్రపాటి కేజ్రీయా, సలోమీ, పాపిశెట్టి సురేష్, యాతం మేరి బాబు, శీలంశ్యామ్, థామస్, గాజుల శ్రీహరి, చంద్రశేఖర్, చెల్లి బాబు, సుబ్బారావు, కనపర్తి బజ్జి బాబు, చుక్కా శివ, కోటి దాసు, బాసి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## పతకం దిశగా భారత గోల్ఫర్..
# చరిత్రకు అడుగు దూరంలో..

(మొదటి పేజీ తరువాయి)

అదితి 201 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది.అమెరికాకు చెందిన నెల్లి కొర్డా 198 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంటే.. హన్నా గ్రీన్?(ఆస్ట్రేలియా), లైడియా(న్యూజిలాండ్?) 203 పాయింట్లతో ఉమ్మడిగా మూడో స్థానంలో ఉన్నారు. ఈ గోల్ఫ్ ఈవెంట్లో ఎవరైతే తక్కువ పాయింట్లు సాధిస్తారో వారే మొదటి స్థానంలో ఉంటారు. కాగా, శుక్రవారం జరగాల్సిన రౌండ్? 4 వాతావరణం అనుకూలించకపోవడంతో శనివారానికి వాయిదా పడింది.ఒకవేళ శనివారం కూడా పోటీలు? జరగకపోతే ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్న అదితికి? రజతం ఖాయం అవుతుంది. ఒకవేళ పోటీలు జరిగిన అదితికి కాంస్యం వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇదే జరిగితే ఒలింపిక్స్?లో పతకం సాధించిన తొలి భారత గోల్ఫర్?గా అదితి అశోక్ చరిత్ర సృష్టిస్తుంది. కనుక అదితి చరిత్ర సృష్టించడానికి అడుగుదూరంలో ఉంది.

## సీబీఐపై సీజేఐ జస్టిస్ రమణ సంచలన వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

వాట్సాప్, ఎస్ఎంఎస్ మెసెజ్లను పంపిస్తూ న్యాయమూర్తులను మానసికంగా వేధిస్తూ, బెదిరిస్తున్నారన్నారు. ఈ వేధింపులు, బెదిరింపులపై ఫిర్యాదులు చేసినప్పటికీ, సీబీఐ చేస్తున్నదేమీ లేదన్నారు. సీబీఐ వైఖరిలో మార్పులేదని చెప్తూ, ఈ విధంగా వ్యాఖ్యానించవలసి రావడం బాధాకరమని కూడా అన్నారు. ప్రతికూల తీర్పు వచ్చినపుడు న్యాయమూర్తులను అపఖ్యాతిపాలు చేసే కొత్త ధోరణి మన దేశంలో వచ్చిందన్నారు. న్యాయమూర్తులు సీబీఐకి కానీ, పోలీసులకు కానీ ఫిర్యాదు చేసినప్పటికీ ఆ వ్యవస్థలు స్పందించడం లేదన్నారు. సీబీఐ, ఇంటెలిజెన్స్ బ్యూరో అసలు ఏమాత్రం న్యాయ వ్యవస్థకు సహకరించడం లేదన్నారు. అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ మాట్లాడుతూ, దాడుల నుంచి న్యాయమూర్తులకు రక్షణ కల్పించవలసిన అవసరం ఉందని అంగీకరించారు. భద్రతను కట్టుదిట్టం చేయవలసి ఉందన్నారు. దాడులకు గురైన న్యాయమూర్తుల జాబితా తన వద్ద ఉందని, కొన్ని కఠినమైన చర్యలను అమలు చేయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ధన్బాద్ అడిషినల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఉత్తమ్ ఆనంద్ ఇటీవల దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఆయన ఓ రోజు ఉదయం ఇంటి నుంచి వాకింగ్ చేయడానికి వెళ్ళినపుడు, ఓ ఆటో ఆయనను ఢీకొట్టడంతో ప్రాణాలు కోల్పోయారు. ఈ కేసును సుప్రీంకోర్టు స్వీయ విచారణకు చేపట్టింది. ఈ కేసు దర్యాప్తు యథాతథ నివేదికను ఓ వారం రోజుల్లో సమర్పించాలని జార?ండ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)కి ఆదేశాలిచ్చింది. ఈ కేసులో తదుపరి విచారణ ఆగస్టు 17న జరుగుతుంది.మరోవైపు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులిచ్చింది. జడ్జిల ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై నివేదికలను సమర్పించాలని కోరింది.

# జగన్ను కలిసిన పీవీ సింధు

(మొదటి పేజీ తరువాయి)

ఒలింపిక్స్కు వెళ్లే ముందు సీఎం జగన్ ఆశీర్వదించారని, ఒలింపిక్స్లో మెడల్ తీసుకురావాలని కోరారని ఆమె తెలిపారు. ఏపీ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందన్నారు. ఉద్యోగాల్లో స్పోర్ట్స్కు 2 శాతం రిజర్వేషన్ గొప్ప విషయం అని పేర్కొన్నారు. నేషనల్స్లో గెలిచిన వారికి వైఎస్సార్ పురస్కార అవార్డులు ఇస్తున్నారన్నారు. అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం స్థలం కేటాయించిందని.. త్వరలోనే అకాడమీ ప్రారంభిస్తానని పీవీ సింధు తెలిపారు.

## సింధుకు ఘనస్వాగతం పలికిన ధర్మాన కృష్ణదాస్,అవంతి శ్రీనివాస్

టోక్యో ఒలింపిక్స్లో కాంస్య పతకం గెలిచి తొలిసారిగా విజయవాడ చేరుకున్న పూసర్ల వెంకట సింధుకు ఘనస్వాగతం లభించింది. మంత్రులు, అధికారులు, పలువురు షట్లర్లు నగరంలోని ఓ హెూటల్ వద్ద పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక, యువజన, క్రీడల శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో సింధు ఒలింపిక్స్లో పసిడి పతకం సాధించి, ప్రపంచ నంబర్ వన్గా నిలవాలని కోరుకుంటున్నానన్నారు.పీవీ సింధు మాట్లాడుతూ ఒలింపిక్స్లో పతకం సాధించడం చాలా గర్వంగా ఉందని, తనపై అభిమానం చూపిన వారందరికీ పతకాన్ని అంకితమిస్తున్నానని తెలిపారు. స్వాగతం పలికిన వారిలో డిప్యూటీ ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర క్రీడలశాఖ ముఖ్యకార్యదర్శి డాక్టర్ రజిత్ భార్గవ, శాప్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి, జిల్లా కలెక్టర్ జె.నివాస్, జాయింట్ కలెక్టర్లు డాక్టర్ కె.మాధవీలత, శివశంకర్ తదితరులున్నారు.

# కేబినెట్ ఆమోదించిన అంశాలు ఇవే..

(మొదటి పేజీ తరువాయి)

ఏపీఐఐసీ, ఏపీఎంబీల వాటాలు 50 నుంచి 74 శాతం పెంపునకు ఆమోదం.
ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి పరిపాలనాపరమైన అనుమతులకు ఆమోదం.
నెల్లూరు జిల్లా దగదర్తి వద్ద పీపీపీ పద్ధతిలో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి... టెక్నో ఎకనామిక్ ఫీజుబిలిటీ స్టడీ రిపోర్టుకు కేబినెట్ ఆమోదం.
ధార్మిక పరిషత్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం.
పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అదనంగా రూ.10 లక్షల ప్యాకేజీకి ఆమోదం. ఇందుకోసం సుమారు రూ. 550 కోట్లు కేటాయించింది.
ఈనెల 13న వైఎస్ఆర్ లైఫ్టైం ఎచీవ్మెంట్ అవార్డులకు కేబినెట్ ఆమోదం.
హైకోర్టు ఆదేశానుసారం ఏపీలో లోకాయుక్త, మానవహక్కుల కమిషన్ కార్యాలయాలు, హైదరాబాద్లో ఉన్న లోకాయుక్త కార్యాలయాన్ని కర్నూలు తరలించాలని నిర్ణయం.
రాష్ట్ర మానవహక్కుల సంఘం కార్యాలయాన్నీ కర్నూలుకు తరలించాలని నిర్ణయం.
గ్రామ, వార్డు సచివాలయాల శాఖలో డైరెక్టర్ పోస్టు మంజూరుకు కేబినెట్ ఆమోదం.
రాష్ట్రంలో పశు సంపదను పెంచేందుకు.. ఆంధ్రప్రదేశ్ బొవైనీ బ్రీడింగ్ ఆర్డినెన్స్– 2021కి కేబినెట్ ఆమోదం.
రాష్ట్రంలో మత్స్య ఉత్పత్తుల పెంపు ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం.
రైతు భరోసా కేంద్రాల్లో విత్తన ఉత్పత్తి పాలసీ ప్రతిపాదనలకు ఆమోదం.
ఉద్యాన పంటల సాగుకు సంబంధించి చట్టసవరణకు కేబినెట్ ఆమోదం.

# సెల్ఫ్ గోల్ చేసుకుంటున్న అప్పలరాజు

శ్రీకాకుళం, ఆగస్టు 6, :శ్రీకాకుళం జిల్లాలో గౌతు ఫ్యామిలీకి మంచి చరిత్ర ఉంది. స్వాతంత్ర్య సమరయోధుడు, బీసీ నేత సర్దార్ గౌతు లచ్చన్న బలమైన రాజకీయ వారసత్వం వారి సొంతం. అటువంటి గౌతు ఫ్యామిలీ 2019 ఎన్నికల్లో పలాసా నుంచి పోటీ చేసి ఓడిపోయింది. అంతకు రెండేళ్ల ముందు వరకూ రాజకీయ వాసనలే ఎరుగని ఒక సామాన్య డాక్టర్ సీదరి అప్పలరాజు జగన్ టికెట్ ఇవ్వడంతో ఎమ్మెల్యే అయిపోయారు. అంతే కాదు ఏడాది తిరగకుండా మంత్రి కూడా అయ్యారు. ఆ మీదట ఆయన జోరు చూపిస్తున్నారు. తన ప్రత్యర్థిగా ఉన్న గౌతు ఫ్యామిలీని ఎదుర్కోవడంతో మంత్రి అప్పలరాజు దూకుడుగా ఉన్నారు. అయితే అది కాస్తా ఇపుడు ట్రాక్ తప్పుతోందని అంటున్నారు.పలాసాలో గౌతు శిరీష 2019 ఎన్నికలలో పోటీ చేశారు. ఆమె తండ్రి శ్యామ సుందర శివాజీ రాజకీయాల నుంచి తప్పుకున్నారు. అంతకు ముందు అయిదేళ్ళూ కూడా ఆమె తండ్రి తరఫున నియోజకవర్గంలో చక్రం తిప్పారు. దాని వల్ల వచ్చిన మంచి కంటే చెడు ఎక్కువై ఆమె ఓడారు. దానికి ఆమె భర్త కూడా చాలా వరకూ కారణం. ఇదిలా ఉంటే మంత్రిగా బాధ్యతలు చేపట్టాక అప్పలరాజు గౌతు ఫ్యామిలీని టార్గెట్ చేశారు అంటున్నారు. మొదట లచ్చన్న విగ్రహాన్ని పలాసా జంక్షన్ లో నుంచి తప్పించడానికి చూశారు. దాంతోనే బీసీలకు వ్యతిరేకం అయ్యారు. పార్క్ స్థలం ఆక్రమణలకు గురి అయిందని మంత్రి చెబుతూ లచ్చన్న విగ్రహాన్ని తొలగించపోయారు కానీ అది బెడిసి కొట్టింది. ఆ తరువాత సైలెంట్ అయ్యారు. అక్కడ టీడీపీ పోరాటమే సక్సెస్ అయింది.శిరీష కూడా గతంలో కంటే ఇపుడు స్పీడ్ పెంచారు. ఆమె ఎక్కువగా విశాఖలో ఉంటారు, క్యాడర్ కి అందుబాటులో ఉండరు అన్న విమర్శలకు చెక్ పెడుతూ ఇపుడు మంత్రిని గట్టిగానే ఢీ కొడుతున్నారు. ఈ నేపధ్యంలో సోషల్ మీడియాలో శిరీష మీద అసభ్యకరమైన పోస్టింగులు పెడుతున్నారన్నది రాజకీయ దుమారాన్నే రేపుతోంది. ఆమె మహిళ. పైగా ప్రముఖ కుటుంబానికి చెందిన వారు. ఇక బలమైన టీడీపీ వెనక ఉంది. దీంతో ఇదిపుడు అప్పలరాజును ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మహిళ అని కూడా చూడకుండా అసభ్యకరమైన పోస్టింగులు పెడతారా అంటూ ఎంపీ కింజరాపు రామ్మోహననాయుడు గట్టిగానే నిలదీస్తున్నారు. శిరీష కూడా దీని మీద ఆవేదన వ్యక్తం చేస్తూ వైసీపీది దిగజారుడు రాజకీయం అంటున్నారు.మంత్రి అప్పలరాజు గౌతు ఫ్యామిలీని రాజకీయంగా గెలవాలి కానీ ఇలాగనా అంటూ అపుడే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిజానికి ఈ విషయంలో మంత్రి అప్పలరాజుకి సంబంధం లేకపోయినా అనుచరులు ఎవరైనా అతి చేసినా కూడా ఆయనే బాధ్యుడు అవుతారు. పైగా మహిళా సెంటిమెంట్ తో పెట్టుకుంటే చిత్తు కావడం కూడా ఖాయమే. ఇపుడిపుడే మంత్రి సర్దుకుంటేనే ఇలాంటి వ్యవహారాలు పునరావృత్తం కాకుండా ఉంటాయని అంటున్నారు. బీసీల దైవంగా ఉన్న లచ్చన్న మనవరాలి విషయంలో ఇలా చేస్తే అది నిప్పుతో చెలగాటమే అవుతుంది అని కూడా అంటున్నారు. మరో వైపు రాజకీయ అనుభవ రాహిత్యంతోనే అప్పలరాజు ఇలా దూకుడు చేస్తున్నారా అన్న ప్రశ్న కూడా వస్తోంది. జగన్ కి సన్నిహితుడిగా, సమర్థుడిగా ముద్రపడిన అప్పలరాజు ఇలాంటి తప్పటడుగులు తమ పార్టీలో ఎవరూ వేయకుండా చూసుకుంటేనే మళ్ళీ మళ్లీ గెలవగలరు అంటున్నారు. మొత్తానికి రాజకీయాలకు అతీతంగా శిరీష విషయంలో మద్దతు దక్కుతోంది. దీని మీద మంత్రి ఏ రకమైన వ్యూహాన్ని అనుసరించి ముందుకు సాగుతారో చూడాలి.

## పోలవరం ప్రాజెక్టులో మరో కీలక నిర్మాణానికి అంకురార్పణ



పోలవరం: పోలవరం ప్రాజెక్టులో మరో కీలక నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. పోలవరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న జల విద్యుత్ కేంద్రం నిర్మాణానికి అవసరమైన ప్రీజర్వ్ టన్నెల్స్ తవ్వకాలను మేఘా సంస్థ ప్రారంభించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా 960 మెగావాట్ల జల విద్యుత్ కేంద్రం నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పనులను మేఘా సంస్థకు ఈ ఏడాది మార్చి నెలలో రివర్స్ టెండరింగ్ విధానంలో అప్పగించారు. దీనికి సంబంధించి ఇప్పటికే 18 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పనిచేసారు. కాగా టన్నెల్ ప్రీజర్వ్ పనులు, ఇతర పనులను జన్కో, తవ్వకం పనులను జలవనరుల శాఖ పర్యవేక్షణలో సాగుతున్నాయి. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో జన్కో, జలవనరుల శాఖల అధికారులు, మేఘ ఇంజనీరింగ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## కాటరాక్ట్ ఆపరేషన్ చేసే ఎన్జీవో లకు కేంద్ర జిఓ ప్రకారం పారితోషికం ఇవ్వండి

అనంతపురం, ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి ఆపరేషన్ కు కేంద్రం విడుదల చేసిన కొత్త సవరణ ప్రకారం పారితోషికం ఇవ్వాలి అని లయన్ డా. ఎం. విరూపాక్ష రెడ్డి, లయన్ డా . ఎం . సురేష్ బాబు, లయన్ తాడికొండ సత్యనారాయణ మరియు శంకర్ ఐ హాస్పిటల్ ( శ్రీ కంచి కామకోటి ట్రస్టు ) ప్రతినిధి శ్రీ శివ ప్రకాష్ అనంతపురం జిల్లా కలెక్టర్ కుమారి నాగలక్ష్మి సెల్వరాజన్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. గత పది సంవత్సరాలుగా ఉచిత కంటి ఆపరేషన్ , శస్త్రచికిత్స, కాటరాక్ట్, గ్లకోమా, ఇతర కంటి జబ్బుల నివారణ కోసం బెంగళూరు కి చెందిన అనుభవజ్ఞులైన కంటి వైద్యుల ద్వారా శంకర్ కంటి ఆసుపత్రి వారి నేపథ్యంలో జరుపుతున్నట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాల్లో 42 వేల మందికి ఉచితంగా ఆపరేషన్లు చేశారు, సుమారు 96 వేల మంది రోగులు తమ శిబిరాలను వినియోగించుకున్నారు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ఎన్జిఓ లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చాలా సార్లు పారితోషికం గురించి విన్నవించుకుంటే గత నెల 8 వ తారీఖున మినిస్ట్రీ ఫర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారు పారితోషికం ఇవ్వాల్సిందిగా సవరణ జి ఓ ఇచ్చారని డా విరూపాక్ష రెడ్డి తెలిపారు. జిల్లాలో గత 18 నెలలుగా కరోనా మూలాన కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయలేకపోయామని డా ఎం సురేష్ బాబు తెలిపారు, చాల మంది చూపు మందగించి ప్రైవేటు ఆసుపత్రులలో చూపించుకునే స్తోమత లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం కంటి శస్త్ర చికిత్సలు ఆరోగ్యశ్రీ ని వర్తింప చేయలేక పోవడం వలన పేద బలహీన వర్గాలకు తీవ్రమైన భారంగా ఉంటున్నదని కార్యదర్శి వైష్ణవ శ్రీనాథ్ తెలిపారు . వచ్చే నెల నుంచి పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా శిబిరాలు ఏర్పాటు చేసినట్లు శంకర్ కంటి ఆసుపత్రి ప్రతినిధి తెలిపారు. కార్యక్రమంలో లయన్ బి నాగేంద్ర ప్రసాద్, కార్యదర్శి లయన్ వైష్ణవ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ శరీర అవయవదాతల అవగాహన సదస్సు



హైదరాబాద్ 6 ఆగష్టు ప్రజాపాలన ప్రతినిధి :శరీర తెలంగాణ అవయవ దాతలు సంఘం అవయవదానం అవగాహనా వారోత్సవాలు సదస్సులు ఈనెల 6 నుండి 13 వరకు అన్ని ప్రభుత్వ రంగాలలో అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారనిఅందులో భాగంగా పోలీస్ డిపార్టుమెంటు వారికి రుద్రూరులో శశిరేఖా గార్డెన్స్ లో సదస్సునిర్వహించారు చాలా అద్భుతంగా ఈ ఈ కార్యక్రమంలో రుద్రుర్ CI అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మా పోలీస్ డిపార్టుమెంటు వారికి ఈవిధమైన అవగాహన కల్పించడం చాలా ఆనందంగా వుందన్నారు. ఎందరో ఆక్సిడెంట్స్అయి మా కళ్ళముందే గిలగిలా కొట్టుకుంటూ చనిపోవడం జరుగుతుంది. ఇలాంటి అవగాహనా సదస్సుల ద్వారా అవయవదానమంటే ఏమిటో తెలుస్తుందన్నారు. స్వయంగా CI గారే జీవన్ దాన్అవయవదాన పత్రం నింపి అందరిలో స్పూర్తి నింపారు! దాదాపు 40 మంది డిపార్ట్ మెంట్ వారుజీవన్ దాన్ ఫామ్స్ నింపడం జరిగింది.బహుషా ఇంతమంది పోలీసులు, SIలు జీవన్ దాన్ ఫామ్స్ ఫిలప్ చేయడం ఇదే మొదటిసారేమో! దీనిలో ప్రెస్ వారు కూడా పాలుపంచుకోవడం మహదానందంగా ఉందని అవయవదాన సంఘం పేర్కొంది . ఈ కార్యక్రమంలో CI అశోక్ రెడ్డి , SI లు, పోలీసులు, గ్రామ MPTC, గ్రామ పెద్దలు, RCలయన్శ్యామ్ సుందర్ పహాడే , మా సంస్థకు బాక్ బోన్ అయిన బాలగంగాధర్ , మా ఆక్టివ్ సభ్యురాలుమంజులావాణి , ప్రసన్న లు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీమా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సామాజిక చైతన్యంతో అవయవదానానిక్ ముందుకొచ్చిన పోలీస్ డిపార్టుమెంటు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కారు ప్రమాదంలో ఒకరి మృతి




నెల్లూరు: జిల్లాలోని పంగిలి చెక్పోస్ట్ వద్ద జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. రాపూరు మండలం పంగిలి చెక్పోస్ట్ వద్ద ఇద్దరు వ్యక్తులను కారు ఢీ కొట్టింది. అనంతరం అపకుండా కారు వెళ్లిపోయింది. పంగిలి గ్రామానికి చెందిన ఎల్లయ్య సనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. అతని పరిస్థితి విషమంగా ఉంది. చికిత్స కోసం క్షతగాత్రున్ని రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ఏలూరు,ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం, రాట్నాలకుంట లో కొలువై ఉన్న శ్రీ రాట్నాలమ్మ తల్లి దర్శనానికి, ఎమ్మెల్యే శ్రీ అబ్బయ్య చౌదరి గారి తో కలిసి చేరుకున్న తెలుగు తేజం, ఒలింపిక్స్ కాంస్య పతక విజేత పీ వి సింధు గారు వారి వెంట కుటుంబ సభ్యులు అభిమానులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి - తహశీల్దార్ చంద్రశేఖర్‌నాయుడు



**ఘంటశాల,** ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: ప్రకాశం బ్యారేజి నుంచి షుమారు 3.50 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయటంతో ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండేలా చూడాలనీ స్థానిక తహశీల్దార్ టి.చంద్రశేఖర్ నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరద ఉధృతిని శ్రీకాకుళంలో పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, పశువుల కాపరులు పశుగ్రాసానికి రేవుదాటి వెళ్ళరాదనీ, జాలర్లు వేటకు వెళ్ళరాదనీ, పల్లపు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలలో ఉండాలన్నారు. తహశీల్దార్ తో పాటు విఆర్వో రామదాసు, పోలీస్ కానిస్టేబుల్ శేషగిరిరావు దేవరకోట విఆర్వో శివప్రసాద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర హ్యూమన్ రైట్ మహిళా విభాగం నూతన కార్యాలయ ప్రారంభించిన కంచర్ల జాన్ బాబు



మైలవరం,ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర హ్యూమన్ రైట్ మహిళా విభాగం నూతన కార్యాలయ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక నూజివీడు రోడ్డులో ని జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మానవహక్కుల సంఘం అధ్యక్షుడు కంచర్ల జాన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ కేంద్రంగా కెజి బాలక్రిష్ణన్,మహేంద్ర శర్మ ఆధ్వర్యంలో ఈ మిషన్ పని చేస్తుందని, ప్రతి పౌరుడు కి సమాజంలో రాజ్యాంగం కల్పించే హక్కుల ను చట్టబద్ధంగా అందించేందుకు ఈ సంస్థ ద్వారా కృషి చేస్తామని తెలిపారు.రాష్ట్ర హ్యూమన్ రైట్ మహిళా విభాగానికి తనను అధ్యక్షురాలు గా నియమించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుల కు కోయా. సుధా కృతజ్ఞతలు తెలియజేశారు మహిళల హక్కుల సాధన కై తన వంతు గా ఎల్లవేళలా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.అనంతరం వివిధ జిల్లాల నుండి వచ్చిన సభ్యులకు కొత్త సభ్యత్వకార్డులను అంజేసారు. సభ్యులకు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మానవ హక్కుల సంఘం కార్యదర్శి జొన్నకూటి విజయ్ కుమార్,ఉపాధ్యక్షుడు అడపాసాయిబాబు,లీగల్ సెల్ రాష్ట్ర సెక్రటరీ డేవిడ్ రాజు,అప్పలరాజు, రాష్ట్ర కమిటీ వారు,జిల్లాఅధ్యక్షురాలు రజని, పద్మ,హ్యూమన్ రైట్స్ సభ్యులు సభ్యులు,మదర్ తెరిస్సా మహిళా మండలి మహిళలు పాల్గొన్నారు.

## పచ్చల తాడిపర్రు లో జగనన్న పచ్చతోరణం



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు మండలం పచ్చలతాడిపర్రు గ్రామంలో శుక్రవారం జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆధ్వర్యంలో వనమహోత్సవం జరిపారు. గ్రామ పరిధిలోని డాన్ బాస్కో స్కూల్ ప్రాంతంలో జిబిసి రోడ్డుకు ఇరువైపులా ముమ్మరంగా మొక్కలు నాటారు.గ్రామ గ్రామాన విరివిగా మొక్కలు నాటడం వాటి సంరక్షణ, పోషణ మన వంతు బాధ్యతగా స్వీకరిద్దామని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన తమ వంతు గా కొన్ని మొక్కలను నాటి, నీరు పోయడం జరిగింది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి మొక్కలు నాటే కార్యక్రమం ను ప్రారంభించిన మన ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతాపూర్వక అభినందనలు తెలియజేశారు. తదనంతరం ఆ కాలనీలో గల మహిళల సమస్యలను విని, ఆ సమస్యల పరిష్కార మార్గాన్ని కై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పచ్చలతాడిపర్రు గ్రామ సర్పంచ్ పెరికల సుధా కృష్ణ మోహన్, మాజీ జడ్పిటిసి సభ్యుడు కోటా శ్రీనివాసరావు, తదితర వై ఎస్ ఆర్ సి పి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన భవననిర్మాణ కార్మికుడికి ఆర్థిక సాయం చేసిన సీఐటీయూ నాయకులు



వీరులపాడు, ఆగష్టు 6 ప్రజాపాలనప్రతినిధి:వీరులపాడు మండలం కొనతాలపల్లి గ్రామంలో సిఐటియు ఆ ధ్వర్యంలో ప్రమాదంలో గాయాలైన కార్మికుడికి పదివే ల రూపాయలు ఆర్థిక సాయం అందించ్చినారు గ్రా మంలో ఇటీవల భవన నిర్మాణ కార్మికులు రేకుల షె డ్డు నిర్మాణం చేస్తుండగా ప్రమాదవశాత్తు క్రిందపడి వెన్నుముక గాయమై ప్రైవేట్ హాస్పిటల్ లో లక్షల రూ పాయలు ఖర్చుపెట్టి వైద్యం చేసుకున్నప్పటికీ వైద్యు లు ఆరు నెలల వరకు ఎటువంటి నిర్మాణాల పనుల కు వెళ్ళవద్దని అలాగే ఆరు నెలలు ఇంట్లోనే ఉండా ల ని వైద్యుల సలహా ఇవ్వడంతో కుటుంబం దిక్కుతో చని పరిస్థితిలో ఏర్పడింది. స్థానిక సిఐటియు నాయ కుల ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు గ్రామాల్లో కమిటీ ఏర్పాటు చేసుకొని నెలకు ఐదు రూపాయల చొప్పున ఏర్పాటు చేసుకున్న నిధుల నుండి గాయాలకు గురైన శ్రీనివాసరావు కుటుంబానికి సిఐటియు నాయకులు నంద్రు రమేష్ భవన నిర్మాణ కార్మిక సం ఘం తరఫున గురువారం రాత్రి అందజేయడం జరి గింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు నంద్రు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ మారుతున్న కార్మికుల యొక్క స్థితిగతులు మారలేదని నిర్మాణ సంఘం సం క్షేమ బోర్డు లో గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా నిధులను దారి మళ్ళించడం జరిగింది అని అన్నారు. సంవత్సర కాలం నుండి ఇసుక దొరక అనేక పని దినాలు కోల్పోయారని కరోనా వైరస్ వల్ల అనేక మంది కార్మికులు మృతి చెందారని ఆ కుటుం బాలను గుర్తించి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించా లని కోరారు. 9వ తేదీ జరిగే మండల కేంద్రాల్లో ధ ర్నాకు భవన నిర్మాణ కార్మికులు వివిధ రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వి జయరాజు, రమేష్ సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి,మండలంలోని పలు సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎడిఏ



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి :గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పొన్నూరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు (ఎడిఏ) సి హెచ్. తిరుమలాదేవి విజ్ఞప్తి చేశారు. పొన్నూరు మండలంలోని సీతారామపురం గ్రామంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కలుపు నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఎడిఏ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తిరుమలాదేవి మాట్లాడుతూ రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు అందిపుచ్చుకోవాలని కోరారు. సమావేశంలో గ్రామ సర్పంచ్, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయులు పరిష్కారం కోరుతూ యు.టి.ఎఫ్ ధర్నా



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి :దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయులు సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు కు అందజేశారు. ధర్నా నుద్దేశించి యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమోషన్లు ఇవ్వాలని, సోషల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, తదితర పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యు.టి.ఎఫ్ నాయకులు రాజా,ప్రసాద్, పి.వి.శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు.



## కరోనాను నియంత్రించటంలో అందరూ భాగస్వామ్యం కావాలి: డాక్టర్ ఝాన్సీ రాణి

పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి :ప్రాణాంతక వ్యాధి కరోనా ను నివారించటంలో ప్రజలు అందరూ సహకరించాలని మన్నవ ప్రాథమిక వైద్యశాల డాక్టర్ కనపర్తి ఝాన్సీ రాణి అన్నారు. ప్రాథమిక వైద్యశాల డాక్టర్ ఝాన్సీరాణి మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలకు వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఆమె మాట్లాడారు. థర్డ్ వే ప్రారంభమవుతున్న ప్రకటనలో భాగంగా ప్రజలందరూ తప్పనిసరిగా మాస్కులు, సామాజిక దూరం పాటించి కరోనా నివారించేందుకు సహకరించాలని కోరారు. ప్రస్తుతం మన్నవ పి హెచ్ సి పరిధిలో కరోనా పాజిటివ్ కేసులు లేవని తెలిపారు. ప్రజలందరూ ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. కరోనాపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## హెల్మెట్‌ల విక్రయాలపై నిఘా పెట్టండి

**ఐఎస్ఐ 4151-2015 మార్కు కలిగిన హెల్మెట్ మాత్ర మే ధరించాలి:జిల్లా కలెక్టరు ఎన్ నివాస్**



విజయవాడ, ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: ద్విచక్ర వాహనాలు నడిపే వాహనచోదకులు తప్పనిసరిగా నాణ్యతా ప్ర మాణాలు కలిగిన ఐఎస్ఐ 4151-2015 మార్కు కలి గిన హెల్మెట్ లను మాత్రమే ధరించాలని, నాసిరకం హెల్మెట్లను ధరించవద్దని జిల్లా కలెక్టర్ ఎన్ నివాస్ మోటార్ సైకిల్ చోదకులకు విజ్ఞప్తి చేశారు.స్థానిక కలె క్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నన్ను ధరిం చు మీకు పునర్జన్మను ఇస్తానుఅనే నినాదంతో రూ పొందించిన గోడ పత్రిని జిల్లా కలెక్టర్ ఎన్ నివాస్, జాయింట్ కలెక్టర్ ఎల్ శివశంకర్, డిటిసి యం పురేంద్ర లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్ ని వాస్, జాయింట్ కలెక్టర్ ఎల్ శివశంకర్ మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు నడిపే వాహనచోదకులు నాసిరకం హెల్మెట్ ధరించడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే సమయంలో హెల్మెట్ పగిలిపోయి ప్రమాద తీవ్రతను పెంచుతుందన్నారు. అకాల మృత్యువాత పడడం, కోమాలోకి వెళ్లడానికి అస్కారం ఇచ్చిన వాళ్ళం అవు తామన్నారు. దానివలన ప్రాణ నష్టం కూడా సంభవిస్తుంది ఆయన తెలిపారు. తక్కువ రేట్లకు దొరుకు తుందని రోడ్లపక్కన అమ్మే నాసిరకం హెల్మెట్ ను కొ నుగోలు చేసి ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నారన్నా రు. నాసిరకం హెల్మెట్ అమ్మిన, ధరించిన కూడానే రమేనని ఆయన అన్నారు. రోడ్డు పక్కల హెల్మెట్లను విక్రయించే షాపులపై పోలీస్ విజిలెన్స్, రవాణాశాఖ అధికారులతో సంయుక్తంగా దాడులు నిర్వహించి చ ట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాహ నాలు విక్రయించే షోరూమ్ లలో కూడా ఆకస్మిక తని ఖీలు చేపట్టి నాసిరకం హెల్మెట్లు విక్రయాలు జరిపై షో రూమ్ లపై కూడా కేసులు నమోదు చేయాలని డిటీసీ పురేంద్ర కు కలెక్టర్ సూచించారు. డిటిసి యం పురేంద్ర మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ద్విచక్ర వాహనాలు న డిపే వారిని తనిఖీలను ముమ్మరం చేస్తామన్నారు. నా సిరకం హెల్మెట్ పెట్టుకున్నా కూడా హెల్మెట్ ధరించలే నట్టుగానే భావించి కేసులు నమోదు చేస్తామన్నారు. ఐఎస్ఐ 4151-2015 ప్రమాణాలు కలిగిన హెల్మెట్లు మాత్రమే ధరించాలని ఆయన కోరారు. తక్కువ ధర కు వచ్చి నాసిరకం హెల్మెట్లను కొనుగోలు చెయ్యవద్ద ని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీడు స్వ చ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు వాసు, రవాణాశాఖ , త దితర శాఖల అధికారులు ఉన్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 07, ఆగష్టు 2021

# వాతావరణ మార్పులపై 'వాణిజ్య' పోరు

యూరోపియన్ యూనియన్ ప్రతిపాదిస్తున్న కార్బన్ బోర్డర్ ట్యాక్స్ (హరిత గృహ వాయువుల ఉద్గారాలను నిరోధించే కఠిన చట్టాలు) అమలులో లేని దేశాల నుంచి అల్యూమినియం, ఉక్కు, సిమెంట్ మొదలైన వస్తువుల దిగుమతులపై విధించే సుంకాన్ని భారత్ వ్యతిరేకించి తీరాలా? దీనికి సమాధానంగా అవును, కాదు అని రెండూ చెప్పవలసి ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్యం హరిత గృహ వాయువుల ఉద్గారాలతో ముడివడి ఉంది. ఇతరదేశాలు కూడా కార్బన్ బోర్డర్ ట్యాక్స్ విధించేలా చేయడం ద్వారా కాలుష్యకారక వాయువుల ఉద్గారాలను నిరోధించడమే యూరోపియన్ యూనియన్ ప్రతిపాదన లక్ష్యం. అయితే, అసమానతలు అంతకంతకూ పెరిగిపోతున్న ప్రస్తుత ప్రపంచంలో వాతావరణ మార్పులపై పోరుకు దేశాల మధ్య అవసరమైన సహకారాన్ని పెంపొందించడానికి ఆ ప్రతిపాదన తోడ్పడుతుందా అనేది అసలు ప్రశ్న.

1990 దశకం తొలినాళ్ళలో ప్రపంచదేశాల నాయకులు సమావేశమై వాతావరణ మార్పుల విషమ ప్రభావాలను నిరోధించే విషయమై కూలంకషంగా చర్చించారు. పర్యావరణ సంక్షోభం ప్రపంచవ్యాప్తంగా తీవ్రమవుతున్న వాస్తవాన్ని గుర్తించి 'ఫ్రేమ్ వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ ఛేంజ్'పై సంతకాలు చేశారు. కాలుష్యకారక వాయువుల ఉద్గారాల వల్ల భూమి వేడెక్కిపోతోందని, ఈ పరిణామం వికృత వాతావరణ వైపరీత్యాలకు దారితీస్తుందనే భయానక సత్యాన్ని వారు అర్థం చేసుకున్నారు. ముఖ్యంగా కార్బన్ డైఆక్సైడ్ వాతావరణంలో శతాబ్దాల పాటు ఉంటుంది. 19వ శతాబ్దం మధ్యనాళ్ళలో పారిశ్రామిక విప్లవం ప్రారంభమైన కాలంలో వెలువడిన కార్బన్ ఉద్గారాలు ఇప్పటికీ వాతావరణంలో ఉండిపోయి భూఉష్ణోగ్రతలు పెచ్చరిల్లిపోయేందుకు కారణమవుతున్నాయి. ఇది, అందరికీ తెలిసిన వాస్తవమే. అయితే విశ్వవ్యాప్తమవుతున్న పర్యావరణ సంక్షోభాన్ని ప్రపంచ దేశాలు కలసికట్టుగా ఎదుర్కోవలసి ఉందనే విషయాన్ని గుర్తు చేయడానికే నేను దాన్ని పునరుద్ఘాటించాను. వాతావరణ విపత్తు తీవ్రమవుతున్న ప్రస్తుత యుగంలోనే ప్రపంచదేశాలు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ముమ్మరంగా చేసుకొంటున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నీ అనుసంధానమవుతున్నాయి. భారీగా పెరిగిపోయిన ఉత్పత్తి కార్యకలాపాల వ్యయాన్ని తగ్గించుకునేందుకే సంపన్న దేశాలు వనిగట్టుకుని ప్రపంచీకరణను ప్రోత్సహిస్తున్నాయనేది ఒక కఠోర వాస్తవం. ఈ కారణంగానే అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రపంచీకరణ పట్ల వ్యతిరేకత పెరిగిపోతోంది. శ్రమ శక్తి చౌకగా లభించే చైనాలో తమ ఫ్యాక్టరీలను నెలకొల్పడం లాభదాయకంగా భావించిన పాశ్చాత్య సంపన్నదేశాలు, ముఖ్యంగా అమెరికా ఆ దేశంలో భారీ పెట్టుబడులు పెట్టాయి. సత్వర ఆర్థికాభివృద్ధికి ఆరాటపడుతున్న చైనా, ఆ మాటకు వస్తే ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలు పర్యావరణ పరమైన భద్రతలను ఉపేక్షిస్తున్నాయి. సంపన్నదేశాల లక్ష్యం ఫలించింది. ఆ దేశాలలో ఉత్పత్తి వ్యయాలు తగ్గాయి. వినియోగం పెరిగింది. చైనా, భారత్, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలలో గణనీయమైన ఆర్థికాభివృద్ధి సుసాధ్యమయింది. ఇప్పుడు చైనా ప్రపంచంలోనే అతి పెద్ద ఎగుమతిదారు. ఆర్థికాభివృద్ధి సాధనలో అమెరికాను సైతం అధిగమించి గొప్ప ముందంజలో ఉంది. కరోనా మహమ్మారి కారణంగా అనేక దేశాల ఆర్థికవ్యవస్థలు కుదేలయిపోయాయి. అయితే అంతర్జాతీయ వాణిజ్యంలో చైనా వాటా అంతకంతకూ పెరుగుతోంది. మరి హరిత గృహ వాయువుల ఉద్గారాలలో చైనా ఇప్పుడు ప్రపంచ అగ్రగామిగా ఉండడంలో ఆశ్చర్యమేముంది? 2020 సంవత్సరంలో చైనా 10.35గిగాటన్నుల బొగ్గుపులుసు వాయువును వాతావరణంలోకి విడుదల చేసింది. అమెరికా కంటే రెట్టింపు స్థాయిలో వాతావరణ కాలుష్యానికి చైనా కారణమవుతుండడం గమనార్హం. అయితే దీనివల్ల పాశ్చాత్య సంపన్నదేశాలకు వివిధ సరుకులు చాలా చౌకగా లభ్యమవుతున్నాయి. ఆ మేరకు ఆ దేశప్రజల వినియోగమూ పెరిగిపోతోంది. 2015లో అమెరికాలో ఒక్కో వ్యక్తి 1990లో కంటే 50 శాతం అధికంగా వస్తువులు, సేవలను వినియోగించుకున్నాడు. ఇదంతా ఆర్థికవ్యవస్థల ప్రపపంచీకరణ ఫలితమేననడంలో సందేహం లేదు. విషాదమేమిటంటే సంపన్నదేశాలు తమ కార్బన్ ఉద్గారాలను తగ్గించలేదు. వస్తూత్పత్తి కార్యకలాపాలను ఇతర దేశాలకు తరలించినప్పటికీ వస్తుసేవలు, విద్యుత్ వినియోగం పెరుగుదల కొనసాగుతోంది. అదే సమయంలో చైనా, భారత్, బ్రెజిల్, వియత్నాం మొదలైన దేశాలలో కూడా హరిత గృహ వాయువుల ఉద్గారాలు భారీగా పెరిగిపోతున్నాయి. కార్బన్ బోర్డర్ ట్యాక్స్ ద్వారా ఆ పర్యావరణ విపత్తును నివారించేందుకు యూరోపియన్ యూనియన్ పూనుకుంది. సంకల్పం మంచిదే. అయితే ఆ ప్రతిపాదనలో అనేక లోపాలు, లొసుగులు ఉన్నాయి. గతంలో స్వేచ్ఛా వాణిజ్యానికి అనుకూలంగా వ్యవహరించిన దేశాలు ఇప్పుడు అందుకు విరుద్ధమైన ప్రతిపాదనలు ఎందుకు చేస్తున్నాయి? తమ స్వంత ఆర్థిక వ్యవస్థలను పరిరక్షించుకునేందుకే కాదూ? వస్తూత్పత్తి కార్యకలాపాలను దేశీయంగా నిర్వహించుకునేందుకు అమెరికా, యూరోపియన్ దేశాలు నిర్ణయించుకున్నాయి. ఆ నిర్ణయంలో భాగమే కార్బన్ బోర్డర్ ట్యాక్స్. అయితే వర్తమాన ప్రపంచం నిన్నటి ప్రపంచం కాదు. సరుకులను చౌకగా ఉత్పత్తి చేసి ఎగుమతి చేసినప్పుడే సత్వర అర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని అభివృద్ధి చెందుతున్న దేశాలు విశ్వసిస్తున్నాయి. మరి వాతావరణ ముప్పుకు కారణమవుతున్న ప్రపంచ వాణిజ్యవ్యవస్థను కార్బన్ బోర్డర్ ట్యాక్స్ మొదలైన చర్యలతో సంస్కరించడం సాధ్యమవుతుందా? ఆ చర్యలు సమస్య పరిష్కారానికి కాకుండా మరింత సంక్లిష్టమవడానికే తోడ్పడుతాయి. మరో ముఖ్యమైన విషయమేమిటంటే కార్బన్ బోర్డర్ ట్యాక్స్ ద్వారా యూరోపియన్ యూనియన్‌కు భారీ ఆదాయం సమకూరుతుంది. అసమానతలు మరింతగా పెరగడానికే అది దారితీస్తుంది. ఉత్పత్తి–వినియోగం పద్ధతుల్లో ఎటువంటి మార్పుకు దోహదం జరగదు. కాలుష్యకారక వాయువుల ఉద్గారాలు యథావిధిగా పెరిగిపోతుంటాయి. అంతర్జాతీయ వాణిజ్యం, వినియోగం సమస్యలను ప్రపంచం ఇంకెంత మాత్రం ఉపేక్షించలేదు. వినియోగాన్ని తగ్గించేందుకు, ఉత్పత్తి వ్యవస్థలను పర్యావరణ అనుకూలమైనవిగా చేసేందుకు కార్బన్ బోర్డర్ ట్యాక్స్ లాంటి వాటిని విధించడం తప్పనిసరి. తద్వారా సమకూరే ఆదాయాన్ని, వాతావరణ మార్పులతో అధికంగా ప్రభావితమవుతున్న దేశాలలో పర్యావరణ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు వెచ్చించి తీరాలి. వాతావరణ మార్పు ప్రపంచ సమస్య అయినప్పుడు దానికి పరిష్కారం కూడా ప్రపంచస్థాయిలోనే ఉండాలి.

# కేరళ పారిశ్రామికీకరణ - సవాళ్ళు

కేరళలో లోని అధిక వేతనాల కారణంగా సుదూర ప్రాంతాలైన అసోం, పశ్చిమ బెంగాల్, ఒడిషా రాష్ట్రాల నుంచి వలస కార్మికులు భారీగా వచ్చారని సామాజిక–ఆర్థిక, పర్యావరణ అధ్యయన కేంద్రం నిర్వహించిన సర్వే చెప్తోంది. ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఒకటుంది. వీటిలో కొన్ని రాష్ట్రాలు 'పరిశ్రమల–స్నేహపూరిత' రాజకీయ వాతావరణానికి, విధానాలకు ప్రసిద్ధి గాంచాయి. అధిక వేతనం కార్మికులకు ఆకర్షిస్తుందన్నది స్పష్టం. కానీ పెట్టుబడిదారులకు అది ఒక నిరోధకం. కేరళ వామపక్ష రాజకీయాలు... పారిశ్రామికీకరణ పట్ల ఊహాజనిత విముఖత... తిరిగి వార్తలలోకి వచ్చాయి. పిల్లల దుస్తుల తయారీలో ప్రపంచంలోకెల్లా రెండవ పెద్ద సంస్థ కీటెక్స్ గార్మెంట్స్ లిమిటెడ్....రూ. 3,500 కోట్లు విలువ చేసే పెట్టుబడి ప్రణాళికను కేరళ నుండి ఉపసంహరించుకోవాలనే నిర్ణయం ఈ వార్తలకు కారణం. ఆ కంపెనీ కేరళ నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకొని తెలంగాణలో పెట్టాలని నిర్ణయించుకుంది. కేరళలో రాజకీయ వాతావరణం తమ వాణిజ్యానికి అనుకూలంగా లేదని ఆరోపిస్తోంది.వామపక్ష పార్టీలకు కేరళ బలమైన కేంద్రం. పెట్టుబడిదారుల పట్ల కమ్యూనిస్టుల వ్యతిరేకత ఈ ప్రతిష్టంబనకు కారణమని అనేక మంది భావిస్తున్నారు. కేరళ పెట్టుబడి విధానంలోని లోపాలు, కేరళ ప్రభుత్వం కొత్త పెట్టుబడులను ఆకర్షించలేకపోవడం గురించి స్థానిక ప్రసార మాధ్యమాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతున్నది. భారతదేశంలో వివిధ రాష్ట్రాలకు ర్యాంకులు ఇచ్చేందుకు వీలుగా రిజర్వ్ బ్యాంకు ఏర్పాటు చేసిన సులభతర వాణిజ్య సూచిక ఆధారంగా, కేరళ 28వ స్థానంలో ఉండగా తెలంగాణ 3వ స్థానంలో ఉంది. రెండు దక్షిణాది రాష్ట్రాలను ఈ విధంగా పోల్చినప్పుడు తప్పనిసరిగా ఒక ప్రశ్న తలెత్తుతుంది. నీతి ఆయోగ్ తాజా సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచిక ప్రకారం కేరళ మొదటి ర్యాంక్ సాధించింది. అయినప్పటికీ పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టేందుకు కేరళను ఎందుకని ఎంచుకోవడం లేదు? వామపక్ష రాజకీయ సిద్ధాంతం కాకుండా మరేదైనా కారణముందా? ప్రభుత్వ విధానాల వల్లే కేరళ పరిశ్రమలను ఆకట్టుకోలేకపోతుందా ? గత సెన్సస్ ప్రకారం 3.5 కోట్ల జనాభాతో కేరళ రాష్ట్రం 38,863 చదరపు కిలోమీటర్ల వైశాల్యానికి పరిమితమై ఉంది. తెలంగాణలో కూడా సుమారుగా అంతే జనాభా ఉంది. కానీ ఆ రాష్ట్రం దక్షిణ పీఠభూమిలో 1,12,077 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉంది. గణాంకాలను పరిశీలించినట్లయితే తెలంగాణ రాష్ట్రం కన్నా కేరళ భూగోళికంగా 3 రెట్లు చిన్నది. కానీ రెండు రాష్ట్రాల్లో జనాభా సుమారుగా సమానంగా ఉంది. కేరళ ఒక ఉత్పత్తి కేంద్రం కావడానికి...జన సాంద్రత, భూమి విలువ–ఎక్కువగా ఉండడం...అడ్డంకిగా వున్నాయనే అంశాన్ని తెలియచేయడానికి ఈ పోలికను ప్రస్తావించాను. భారత దేశ జన సాంద్రత ఒక చదరపు కిలోమీటరుకి 382గా ఉంది. అయితే కేరళలో జన సాంద్రత ఒక చదరపు కిలోమీటరుకి 859గా ఉంది. 'వ్యాపారానికి అనుకూలం'గా ఉన్న ప్రధాన రాష్ట్రాల జనసాంద్రతను పరిశీలించినట్లయితే పెద్ద భూభాగాలతో పాటు తక్కువ జన సాంద్రత ఉండడం ఈ రాష్ట్రాలకు సానుకూలమైన అంశం. ఉదాహరణకు భారత దేశ పారిశ్రామిక కేంద్రమైన గుజరాత్ రాష్ట్ర జనసాంద్రత చదరపు కిలోమీటరుకి 308 మాత్రమే. కేరళలో 30 శాతం భూమి అటవీ ప్రాంతం. అటువంటి ప్రదేశాల్లో పరిశ్రమల ఏర్పాటుకు అనుమతించరనే వాస్తవాన్ని కూడా గమనంలో ఉంచుకోవాలి. ప్రఖ్యాత జీవావరణ శాస్త్రవేత్త మాధవ్ గాడ్గిల్ ఆధ్వర్యంలో పశ్చిమ కనుమల జీవావరణ నిపుణుల ప్యానెల్ 2011లో నిర్వహించిన అధ్యయనంలో చెప్పినట్టుగా కేరళలో అనేక ప్రాంతాలు జీవావరణపరంగా సున్నితమైనవి. పరిశ్రమలకు అనుకూలించనివి. ఎందుకంటే, అవి పర్యావరణాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి కనుక. అందువల్ల కేరళని ఇతర రాష్ట్రాలతో పోల్చేటప్పుడు కేరళ ప్రత్యేక భౌగోళిక స్వభావాన్ని తప్పక పరిగణనలోనికి తీసుకోవాలి. భూమి లభించకపోవడం, జనసాంద్రత అధికంగా ఉండడం అనేవి రాష్ట్రంలో పెద్ద పరిశ్రమలు లేకపోవడానికి ప్రధాన కారణాలు. అయినప్పటికీ, ఇతర అంశాలు కూడా కేరళలో అటువంటి సంస్థలు తక్కువగా ఉండడానికి దోహదం చేశాయి. అనేక మంది పెట్టుబడిదారులు కార్మిక వేతనాల వ్యయం ఎక్కువగా ఉండడాన్ని తీవ్ర సమస్యగా పరిగణిస్తారు. కేరళ విపత్తు తరువాత అవసరాల అంచనా ప్రకారం...2018 ఘోరమైన వరదల తరువాత ఐక్యరాజ్య సమితి నిపుణులు, కేరళ ప్రభుత్వం నిర్వహించిన అధ్యయనం ప్రకారం, 35 లక్షల నైపుణ్యం కలిగిన, నైపుణ్యంలేని వలస కార్మికులు రాష్ట్రంలోని వివిధ రంగాల్లో పని చేస్తున్నారు. ఇది మొత్తం రాష్ట్ర జనాభాలో సుమారు పది శాతంగా ఉంటుంది. ఈ అధిక వేతనాలు అధిక వలసలను ప్రోత్సహిస్తున్నాయి. లేబర్ బ్యూరో, లేబర్, ఉద్యోగిత మంత్రిత్వ శాఖ ప్రచురించిన నివేదిక ప్రకారం కేరళలో నైపుణ్యం లేని పురుష కార్మికునికి సగటు వేతనం రూ. 700.70. అయితే జాతీయ సగటు రూ. 286.60. భారత ఉపఖండంలో ఇదే నైపుణ్యం లేని కార్మికులకు చెల్లించే అత్యంత ఎక్కువ వేతనం. 'సులభతర వాణిజ్య సూచిక' ప్రకారం అగ్ర స్థానంలో ఉన్న రాష్ట్రాల్లో వేతనాలను కేరళతో పోల్చినట్లయితే అత్యంత తక్కువగా ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు 'సులభతర వాణిజ్య సూచిక' ప్రకారం మొదటి స్థానంలో ఉన్నాయి. కానీ ఈ రాష్ట్రాల్లో సగటు వేతనాలు అతి తక్కువగా 301.30, రూ. 257.70 గా ఉన్నాయి. కేరళలో లోని అధిక వేతనాల కారణంగా సుదూర ప్రాంతాలైన అసోం, పశ్చిమ బెంగాల్, ఒడిషా రాష్ట్రాల నుంచి వలస కార్మికులు భారీగా వచ్చారని సామాజిక–ఆర్థిక, పర్యావరణ అధ్యయన కేంద్రం నిర్వహించిన సర్వే చెప్తోంది. ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఒకటుంది. వీటిలో కొన్ని రాష్ట్రాలు 'పరిశ్రమల–స్నేహపూరిత' రాజకీయ వాతావరణానికి, విధానాలకు ప్రసిద్ధి గాంచాయి. అధిక వేతనం కార్మికులకు ఆకర్షిస్తుందన్నది స్పష్టం. కానీ పెట్టుబడిదారులకు అది ఒక నిరోధకం. కేరళ రాష్ట్ర అధిక అక్షరాస్యతను సామాజిక అభివృద్ధికి సూచికగా పరిగణించాలి. కానీ ఈ అత్యధిక అక్షరాస్యతే తమకు ప్రమాదం తెచ్చి పెడుతుందని పెట్టుబడిదారులు భావిస్తారు. ఈ ప్రజలకు తమ హక్కుల పట్ల అవగాహన ఉంటుందని, తమ హక్కుల కోసం గట్టిగా పోరాడతారని పెట్టుబడిదారులు నమ్మడమే దీనికి కారణం. ఇది గతంలో అనేక కంపెనీలలో యాజమాన్యాలకు, కార్మికులకు మధ్య ఘర్షణకు దారితీసింది. అదే కొన్ని సందర్భాల్లో కంపెనీల శాశ్వత మూసివేతకు కూడా దారితీసింది. కొన్ని సందర్భాల్లో అతి పెద్ద వ్యాపార సంస్థలు కూడా రాష్ట్రంలోని తమ కార్యకలాపాలను బలవంతంగా మూసివేశాయి. 2001లో ఆదిత్య బిర్లా యాజమాన్యం లోని గ్రాసిమ్ ఇండిస్టీస్ లిమిటెడ్ శాశ్వత మూసివేత, ఈ రాజకీయ క్రియాశీలతకు తార్కాణంగా చెప్పుకోవచ్చు. ఉద్యోగుల హక్కులను ఉల్లఘించడంతో పాటు పర్యావరణ కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రజలు అనేక సంవత్సరాలపాటు పోరాటం చేసినందున కంపెనీ మూసివేయబడింది. అదే విధంగా కీటెక్స్ గార్మెంట్స్ తయారీ యూనిట్ల పర్యావరణ కాలుష్యానికి వ్యతిరేకంగా స్థానిక ప్రజలు అనేక పోరాటాలు చేసారు. కంపెనీ తన ఉద్యోగులకు కనీస వేతనాలను ఉల్లంఘించినందుకు కేరళ హైకోర్టులో కేసును ఎదుర్కొంటోంది. కార్మికుల రాజకీయ సమీకరణలు పెట్టుబడిదారులను దుర్బలులను చేస్తాయనేది కాదనలేని సత్యం. దేశంలో ప్రతి రాష్ట్రానికి తనకంటూ ప్రత్యేకమైన వనరులు, లక్షణాలు వున్నాయి. కనుక, ఒకే కొలమానాన్ని ఉపయోగించి రాష్ట్రాలను 'పరిశ్రమలకు అనుకూల లేదా ప్రతికూల' రాష్ట్రాలుగా వర్గీకరించడం అశాస్త్రీయమైనది. 'సులభతర వ్యాపార సూచిక'ను పెట్టుబడిదారుల దృక్పథం నుంచి, వారి సౌలభ్యం ఆధారంగా నిర్ణయించకూడదు. జీవావరణ పరంగా చూసినట్లయితే సున్నితమైన అరేబియన్ సముద్ర తీరం, పశ్చిమ కనుమల మధ్య వున్న ఒక చిన్న రాష్ట్రం కేరళ. ఇది పరిశ్రమల కోసం పెద్ద భూభాగాలను కేటాయించలేదు. 'సులభతర వ్యాపారం' అంటే సాగు భూములను లేదా జీవావరణపరంగా సున్నితమైన భూములను పారిశ్రామిక పార్కులుగా మార్చడమే అన్నట్లయితే... కేరళ ఆ ర్యాంకుల జాబితాలో విశిష్టమైన స్థానం కోసం ప్రయత్నం చేయకూడదు. కేరళ అభివృద్ధి ప్రణాళిక నమూనా...తెలంగాణ లేదా గుజరాత్ మాదిరిగా ఉండకూడదు.

# కోవిడ్ సమయంలో "అంబేద్కర్ యూనివర్సిటీ" విద్యార్థి సహాయ సేవలు భేష్

భారత దేశంలో మొదటి సార్వత్రిక విశ్వవిద్యాలయం అయిన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్ ఓపెన్ యూనివర్శిటీగా 1982 ఆగస్టు 26న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ (%ఋూాఖ% చట్టం 1982) ద్వారా స్థాపించబడింది. తదనంతరం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీగా 1991, అక్టోబర్ 26న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్చింది. మారుతున్న వ్యక్తిగత, సామాజిక అవసరాలను తీర్చడానికి సమాజంలోని అన్ని వర్గాలకు ఉన్నత విద్య అవకాశాలను అందించడానికి అంబేద్కర్ ఓపెన్ 53.63 ఎకరాల్లో అంబేద్కర్ ఓపెన్ విశ్వవిద్యాలయం స్థాపించారు. విశ్వవిద్యాలయం అందించే అన్ని కోర్సులని న్యూ డిల్లీలోని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ గుర్తించింది. ఈ విశ్వవిద్యాలయం నినాదం "అందరికీ విద్య". దేశంలో ఓపెన్ యూనివర్సిటీ లలో డిగ్రీ స్థాయిలో సెమిస్టర్ విధానం ప్రవేశ పెట్టిన మొదటి ఓపెన్ యూనివర్సిటీ.

కోవిడ్–19 సమయంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశ పెట్టిన విద్యార్థి సహాయ సేవలు మంచి ఫలితాలు ఇచ్చాయి. ముఖ్యంగా ప్రవేశాలలో మన రాష్ట్రంలో మొదటి సారి ఆన్ లైన్ లో దూర విద్యా ప్రవేశాల దరఖాస్తులు మొదలు పెట్టిన యూనివర్సిటీ అయినప్పటికీ కోవిడ్ సమయంలో ప్రత్యక్ష సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ లేకుండా నేరుగా వెబ్ సైట్ లలోనే సంభందిత ధ్రువ పత్రాల అప్ లోడ్ ఆప్షన్ ఇవ్వటం వలన విద్యార్థులు నేరుగా వారి ఇంటి నుండే ప్రవేశాలు పొందారు. సమాచారం కోసం సోషల్ మీడియా టెలిగ్రామ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఛానల్ ని కుడా ఏర్పాటు చేసారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న విషయ నిపుణులతో యూనివర్సిటీ క్యాంపస్ నుండి ఆన్ లైన్ తరగతులను కుడా నిర్వహించారు. డిగ్రీ , పి.జి , డిప్లొమా అన్ని కోర్సులకి తరగతులని జూమ్, యూ ట్యూబ్ ద్వారా నిర్వహించి విద్యార్థులకు మరింత చేరువయ్యారు. ఈ విధంగా నూతన భోధన అభ్యసయన సంస్కరణలు తీసుకొస్తూ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ తెలుగు రాష్ట్రాల్లో మరింత ఆదరణ పొందుతుంది. దూర విద్య చరిత్రలో మొదటిసారిగా ఇటీవల ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఓపెన్ యూనివర్సిటీలు న్యాక్ గ్రేడ్ లు సాధించాయి. దేశంలో మొదటి సార్వత్రిక యూనివర్సిటీ అయిన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కుడా వచ్చే ఏడాది న్యాక్ గ్రేడింగ్ పొందే విధంగా కావలసిన విధానాలను రూపొందించటంలో వర్శిటీ అధికారులు కృషి చేస్తున్నారు. దేశంలో ఉన్న ఓపెన్ యూనివర్సిటీ లలలో ఎప్పటికప్పుడు నూతన విధానాలను నేటి ఆధునిక కాలానికి అనుగుణంగా సంస్కరణలను ఏర్పాటు చేయటంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ముందు ఉంటుంది.అందుకు అనుగుణంగా వచ్చే ఏడాది సెమిస్టర్ విధానం , అన్ని ప్రోగ్రాములు ఇంగ్లీష్ మీడియంలో ఉండేలా మరిన్ని ఉపాధి , నైపుణ్యం గల నూతన ప్రోగ్రాములను తీసుకవచ్చేలా కృషి చేస్తున్నారు. కరోనా రెండో దశ తర్వాత పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులు తమ విద్యా సంవత్సరం నష్ట పోకుండా చర్యలు తీసుకున్నారు. కోవిడ్ సమయంలో డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులకు పుస్తకాలూ ముద్రణ కాకపోవటం వల్ల వారికి %వ% – కోర్సు మెటీరియల్ సాఫ్ట్ కాపి రూపంలో అందించి పరీక్షలు నిర్వహించారు. యూ ట్యూబ్ లో రికార్డ్ చేసిన భోధన వీడియోలను, ఆడియో లెసన్స్ పొందుపరచారు. దూరదర్శన్ ద్వారా టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ అభ్యర్థుల సందేహాలని నివృతి చేస్తున్నారు. సామాజిక మాధ్యమాలలో కుడా విద్యార్థులకు సమాచారాన్ని చేరవేశారు. డిజిటల్ మూల్యాంకనం ద్వారా సకాలంలో పరీక్షా ఫలితాలు విడుదల చేస్తూ, డిగ్రీ పూర్తి చేశాక విద్యార్థులు ఇంటి వద్దకే సర్టిఫికెట్స్ పంపిస్తున్నారు దేశంలో అతిపెద్ద సార్వత్రిక యూనివర్సిటీ అయిన ఇగ్నో యెక్క అనుభవాలని కుడా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో స్వీకరిస్తే మంచి ఫలితాలు వస్తాయి. గతంలో నూతన ప్రోగ్రాములను ప్రవేశ పెట్టాలని చూసినా కోవిడ్ వల్ల ఈ ఏడాది కొత్త కోర్సుల ప్రతిపాదన లేకుండానే నూతన ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేశారు. న్యాక్ గుర్తింపు లో నూతన కోర్సులు ఉపయోగపడతాయి. సాధారణ ప్రోగ్రాముల తో పాటు ఉపాధి అవకాశాలు గల ప్రోగ్రాములని ప్రవేశపెట్టాలి. అందుకు అనుగుణంగా ఉన్నత విద్యా సంస్థలు, వివిధ విశ్వవిద్యాలయాల తో అనుసంధానం చేసుకొని పని చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా డిమాండ్ ఉన్న డేటా సైన్సు, ఆర్టిఫిషల్ ఇంటలీజన్స్ లాంటి సాంకేతక కోర్సులతో పాటు, సైన్సు, సామజిక శాస్త్రాలలో సోషల్ ఆంత్రోపాలజీ, సోషల్ వర్క్, డెవలప్మెంట్ స్టడీస్, రూరల్ డెవలప్మెంట్, ఇంటర్నేషనల్ స్టడీస్, జెండర్ స్టడీస్, అర్బన్ స్టడీస్ అధునాతన లాంటి కోర్సులని ప్రవేశపెట్టాలి. తెలంగాణలో నూతన జిల్లాల కేంద్రంలో నూతన ప్రాంతీయ సమన్వయ కేంద్రాలను ఏర్పాటు చేస్తే గ్రామీణ, గిరిజిన ప్రాంత వాసులకి దూర విద్యా మరింత చేరువలో ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా సేవలు అందిస్తున్న అంబేద్కర్ యూనివర్సిటీని కొన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రధానంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో అధ్యాపకుల, నాన్ టీచింగ్ ఉద్యోగుల కొరత వేదిస్తుంది. ప్రధాన క్యాంపస్ లో పాటు ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ప్రాంతీయా సమన్వయ కేంద్రాలలో కుడా భోధనేతర సిబ్బంది కొరత ఉంది. చాలా ఏళ్ళ నుండి ఒప్పంద, తాత్కాలిక విధానంలో పని చేస్తున్నారు. ప్రాంతీయ సమన్వయ కేంద్రాలలో అన్ని మౌలిక వనరులని, అధునాతన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రభుత్వం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మరియు అధ్యయన కేంద్రాల అభివృద్ధికై మరిన్ని నిధులని కేటాయించాలి. ఖైదీలకు, ఆర్మీ, జవాన్లకు కుడా ఉన్నత విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ భవిష్యత్తులో వెనుకబడిన యస్.సి, యన్.టి, ఒంటరి మహిళలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్, బలహీన వర్గాలకు, కోవిడ్ ద్వారా తల్లిదండ్రులని కోల్పోయిన విద్యార్థులకు ఉచిత ఉన్నత విద్యని అందిచాలని కోరుకుంటున్నాం. జాతీయ స్థూల నమోదు నిష్పత్తిలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కీలక పాత్ర పోషిస్తూ తెలుగు రాష్ట్రాల ప్రజలకి భవిష్యత్తులో ఉన్నత విద్యని మరింత దగ్గర చేయాలని ఆశిద్దాం.

**శ్రవణ్ కుమార్ కందగట్ల**
**కాకతీయ యూనివర్సిటీ,**
**86393 74879**



## కల్తీ నూనెతో ఆహారపదార్థాలు తయారీ చేసి జేబులు నింపుకుంటున్న వ్యాపారస్తులు

**కొరవడిన అధికారుల పర్యవేక్షణ**

నందిగామ, ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలకు ముఖ్యమైన అవసరాలలో గాలి,నీరు తరువాత ఆహారం గాలినీరు ఎలాగూ ప్రకృతిలో ఉచితంగా లభిస్తాయి.మూడవ ముఖ్యమైన అవసరం పొట్ట నింపుకునే ప్రయత్నం జా నెడు పొట్ట నింపుకోవడంకోసం ఇంటిని మినహా యిస్తే హొటళ్లు,మిఠాయిషాపులు,ఇతరత్రా తినుభండారా లను ప్రజలు ఆశ్రయిస్తుంటారు.ప్రజల అవసరాన్ని ఆ సరాగా చేసుకొని కొంతమంది బడా వ్యాపారస్తుల ద గ్గరనుండి చిన్నచిన్న షాపులు నడిపేవారిదగ్గ నుండి అందరూ ప్రజల్ని మోసం చేయడానికి సిద్ధమ వుతు న్నారు.ఏదైనా తినేటప్పుడు చిన్నపలుకు నోట్లో పడి తేనే తినేదాన్ని వదలివేస్తాం క అలాంటిది ఇది ఈ షా పుల వాళ్లు తయారు చేసేటటువంటి రీసైకిల్ చే సిన టువంటి నూనె వాడి ప్రజల ప్రాణాలని హరించి వేస్తు న్నారు వీరు మాత్రం దండిగా డబ్బు సంపాదిస్తు న్నా రు చివరకి ప్రభుత్వం పేదప్రజలకు ఇచ్చే రేషన్ బి య్యాన్ని కూడా స్వీట్ల షాపులవారు వదలిపెట్టడం లే దు.బియ్యాన్ని అతితక్కువరేటుకి కొని మిఠాయిలు తయారీలో వాడుతున్నారు.అసలు వీరికి ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారుల నుంచి పర్మిషన్ లు ఉన్నాయా ఒక వేళ ఉన్నా ప్రతి మూడు నెలలకు నెలకి ఆరునెలలకి తనిఖీచేస్తున్నారా వీరిపై అధికారులు పర్యవేక్షణ ఉ ం దా వీటన్నింటికీ సమాధానాలు లేవుఎందుకు అధికా రులు అంత ఉ దాసీనంగా వ్యవహరిస్తున్నా రు.ఇటీ వల నూతనంగా రిజిస్టర్ కార్యాలయం పరిధిలో నూ తనంగా కొంతమంది వ్యాపారస్తులు మిఠాయి కొట్లు పెట్టి ప్రజాల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా రు. ఈ విధంగా ప్రజలప్రాణాలతో చెలగాటమాడే వారిపై ఖఠినంగాచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటు న్నారు.

### ఆరోగ్యవంతమైన సమాజానికి తల్లిపాలు పునాది వంటివి...



జగ్గయ్యపేటఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: తల్లిపాలు ఇవ్వ డంవల్ల భావి సమాజానికి ఆరోగ్యవంతమైన పౌరు లను అందజేసిన వారవుతారని ఐసిడిఎస్ గ్రేడ్1 సూ పర్వైజర్ కె.ఉషారాణి అన్నారు. శుక్రవారం జగ్గయ్య పేట 1వవార్డులోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆ మె పాల్గొని మాట్లాడుతూ బిడ్డలకు 6నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా వారిలో ఇమ్యూనిటీ పెరిగి భవిష్యత్తులో వారు ఆరోగ్యంగా పెరిగేందుకు తోడ్పడుతుందని అన్నారు. అంతేకాకుం డా బిడ్డకు తల్లికి మధ్య అనుబంధం పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి గిరి జారాణి, హెల్త్ రిసోర్స్ పర్సన్స్ సుజాత, శ్రీవాణి, అం గన్వాడీ టీచర్లు దీవెనమ్మ, భారతి, అంగన్వాడీ లబ్ది దారులు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మండల మాజీ అధ్యక్షుడు ఎర్ర వెంకటే శ్వరరావు 60వ జన్మదిన వేడుకలు



జగ్గయ్యపేటఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి తరుపున జగ్గయ్యపేట ఆర్యవైశ్య చై తన్య పోరాట సమితి ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు చారు గుండ్ల వెంకట లక్ష్మీనారాయణ. కొండ. జగ్గయ్యపేట ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఆర్యవైశ్య మండల మాజీ అ ధ్యక్షుడు ఎర్ర వెంకటేశ్వరరావు 60వ జన్మదిన శుభ సందర్భంగా వారి దంపతులను ఘనంగా సత్కరించి వనం మనం కార్యక్రమంలో భాగంగా పచ్చదనం పరి శుభ్రత కొరకు వారికి మొక్కలను అందించి వారిచే మొక్కలు నాటి నుంచి ప్రతి ఒక్కరూ తీపి గుర్తుగా మొక్కలు నాటాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్ర పంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్ర రాష్ట్ర వర్తక వాణి జ్య కమిటీ చైర్మన్ కొత్త పురుషోత్తం కృష్ణాజిల్లా ఆర్య వైశ్య మాజీ అధ్యక్షులు నూకల మల్లికార్జునరావు రం గా. మున్సిపల్ మాజీ ఆర్ ఐ కర్లపాటి. వెంకటేశ్వర్లు . కొండ. కొంకి మల్ల మధు మరియు ఆర్య వైశ్య ప్రము ఖులు పాల్గొన్నారు.

# నోటిఫికేషన్ రాకుండా ఇంటర్ అడ్మిషన్లు.. తరగతులు ..

ఒంగోలు ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: ప్రకాశం జిల్లా లో నోటిఫికేషన్ రాకుండానే జిల్లాలోని కొన్ని ప్రైవేట్ జూనియర్ కాలేజీల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు 2021%--%22 విద్యా సంవత్సరానికి ఇంటర్ అడ్మిషన్లు పూర్తి చేస్తున్నారు. అంతేకాక ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో చేరె విద్యార్థులు ఎక్కడ జారిపోతారోనని అడ్మిషన్ అయిన విద్యార్థులకు ఏకంగా తరగతులు బహిరంగంగా నిర్వహించడం వారి నిబద్ధతకు అద్దం పడుతోంది. ప్రభుత్వ ఆదేశాలను తుంగ లో తొక్కి అనధికారిక కార్యక్రమాలకు పాల్పడే వారి కళాశాలల గుర్తింపు రద్దుచేస్తామని జిల్లా అధికారులు ప్రకటనలు చేయడంతోనే నరిపెట్టుకుంటున్నారు. అనధికారికంగా అడ్మిషన్లు చేసిన విషయం విద్యార్థుల వారి తల్లిదండ్రులు విమర్శలు చేస్తున్నారు. కొన్ని కళాశాలలు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తూ. మొదటి సంవత్సరం విద్యార్థులకు చేర్చుకునే విధంగా కొత్త రకం జిమ్మిక్కులతో యాజమాన్యం వ్యవహరిస్తున్నారు. దాదాపుగా ఏ ప్రవేటు కళాశాలలోను ఫీజుల వివరాల పట్టిక కనిపించడం లేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులకు యాజమాన్యం చెప్పిందే ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు అనే భావన కలిగిస్తున్నారు. పేద విద్యార్థులకు ప్రతి ప్రవేటు కాలేజీ లో కనీసం కొంత శాతం వేరకు ఉచిత విద్య అందించాల్సిన అవసరం వుంది. కానీ యాజమాన్యం నిబంధనలు ఉల్లంఘించి పేద విద్యార్థి ని కూడా ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. పేద విద్యార్థులు గవర్నమెంట్ కళాశాలకు వెళ్లవచ్చని కొన్ని కళాశాలల యాజమాన్యం హేళనగా మాట్లాడుతున్నట్లు కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులను చేర్చుకునేటపుడు లెక్చరర్లుగా కొందరిని చూపించి రోజులు గడిచిన తరువాత అర్హతలు కూడా లేని వారిని లెక్చరర్గా పరిచయం చేసన్తా కొన్ని కళాశాలల యాజమాన్యం కాలం వెల్లదీస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎడ్యుకేషనల్ ట్రస్టుగా ప్రభుత్వం దగ్గర గుర్తింపు తీసుకుని కళాశాలలు నిర్వహిస్తూ లాభాలే ధ్యేయంగా పనిచేస్తున్న కళాశాలల పై కనీసం అధికారులు తనిఖీలు గానీ చర్యలు గానీ లేవని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత జిల్లా అధికారులు కళాశాలలపై తనిఖీలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.



## కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న సీఐటీయూ నాయకులు

**కేంద్ర కార్మిక వ్యతిరేక విధానా లకు నిరసనగా ఈ నెల 9 నా నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి**



కంచికచర్ల,ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం అవ లంభిస్తున్న రైతు,కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఈ నెల 9 న పట్టణ, మండల కేంద్రాల్లో జరి గే నిరసన కార్యక్రమాల్లో కార్మికులు పాల్గొని జయప్ర దం చేయాలని సీఐటీయూ పశ్చిమ కృష్ణా జిల్లా ప్రధా న కార్యదర్శి యన్సీహెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కంచికచర్ల లో శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కోట కళ్యాణ్ తో కలిసి 9 న జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరు తూ కార్మికుల అడ్డాలలో పర్యటించి కరపత్రాలు పం పిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లోని మోడీ ప్రభుత్వం రైతాంగానికి నష్టదా య కమైన మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి, వ్యవసాయాన్ని కార్పొరేట్ చేతుల్లో పెట్టటానికి చూ స్తుందన్నారు. ఈ చట్టాలను రద్దు చేయాలని ఏడాది కాలంగా రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలు చే స్తున్నా ప్రభుత్వం దిగి రావటం లేదన్నారు.మరోప్రక్క పెట్రోల్ డీజిల్ ధరలను రోజురోజుకూ పెంచుతూ ప్రజ లపై భారాలు మోపుతున్నారు. కార్మకలకు వ్యతిరే కంగా 4 లేబర్ కోడ్ లు తీసుకువచ్చి, ఉన్న చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తు న్నారు. ఈ విధానాలను తిప్పికొట్టేందుకు ఆగస్టు 9 న క్విట్ ఇండియా ఉ ద్యమం స్ఫూర్తితో, సేవ్ ఇండియా దినంగా పాటించి సీఐటీయు ఆధ్వర్యంలోని, వ్యవసా య కార్మిక సంఘం కౌలురైతు సంఘం, ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని పట్టణ, మండల కేంద్రాల్లో ని రసన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు చెప్పారు.ఈ నిరసన కార్యక్రమం లో అన్ని రంగాల కార్మికులు, రై తులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశా రు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు బె జ్జం భూషణం, నాయకులు సయ్యద్ ఖాశిం, కాశిబో యిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గుట్టుచప్పుడు కాకుండా గ్రామాలలో తెలంగాణ అక్రమ మద్యం అమ్మకాలు

జగ్గయ్యపేట, ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలో ప లు గ్రామాలలో గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణ రాష్ట్రం నుండి తెచ్చి అక్రమ మద్యాని ఒక్క కోర్టర్ కి 60 రూపాయలు నుండి 100 రూపాయల మధ్యలో లాభాలతో అమ్ముతున్నట్లుగా ప్రజల నుండి పుకార్లు వినిపిస్తున్నాయి.గతంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్యపాన నిషేధాన్ని ప్రకటించగా మండలంలో పలు గ్రామాలలో గతంలోనే సారా బట్టీలు పెట్టి అమ్మ డం జరిగిందని,అప్పుడే సారా ఏరులై పారుతున్న గ్రా మాలను ఎక్సైజ్ శాఖ గుర్తించడం జరిగింది.ప్రస్తుతం ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దశల వారీగా మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తుండగా,జగ్గయ్య పేట నియోజకవర్గ,మండల ప్రాంతం సరిహద్దు తెలం గాణా రాష్ట్రానికి ఆనుకొని ఉండటంతో పోలీస్ శాఖ సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పటిష్టమైన నిఘాతో అక్రమ మద్యాన్ని నివారించి,వారి వాహనా లను సీజ్ చేసి,వారి పై కేసులు నమోదు చేస్తున్న సం గతి అందరికీ తెలిసిన విషయమే.కాని గ్రామాలలో గ్రా మ సచివాలయం,వాలంటరీ వ్యవస్థ పటిష్టంగా ఉన్న ప్పటికీ అడ్డదారులు తొక్కుతున్న కొంతమంది మా త్రం ఏదో రూపాన అక్రమ మద్యం వీధులలో,ఇండ్ల స మీపంలో క్వాటర్ సీసాలను అమ్ముతున్నట్లుగా పలు వురి ద్వారా తెలుస్తుంది.దీని వల్ల మద్యం త్రాగే వారు అసలో,నకిలీనో తెలియక అధిక ధరతో అక్రమ మ ద్యం దారులు త్రాగే వారికి అమ్ముతున్నట్లుగా పలు వురు తెలిజేస్తున్నారు.సరిహద్దులో పటిష్టంగా అక్రమ మద్యాని నివారించడానికి ఏ విధమైన శ్రద్ధ చూపిస్తు న్నారో? అదేవిధంగా అక్రమ మద్యం అమ్ముతున్న వా రి పై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి గ్రామాలలో తెలంగాణ అక్రమ మద్యం అమ్మకాలను నివారించాలని. గ్రామా లలో అక్రమ మద్యం అమ్మకాల నివారణ చర్యలపై చిల్లకల్లు యస్ఐ దుర్గాప్రసాద్ గారిని వివరణ కోరగా అక్రమ మద్యం అమ్ముతున్న వారి వివరాలు తెలియ జేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని, అక్రమం గా మద్యం తరిలిస్తున్న,అమ్మిన వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజే శారు.

## సామినేని విమలాభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోవిడ్ కేర్ సెంటర్ డాక్టర్లు, నర్సులు, కమిటీ సభ్యులు, దాతలకు సన్మాన కార్యక్రమం



జగ్గయ్యపేట, ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలో 100 పడకలతో ఏర్పాటు చేసిన కోవిడ్ కేర్ సెంటర్ నందు విధులు నిర్వహించిన డాక్టర్లు, నర్సులు, కోవిడ్ కేర్ సెంటర్ కమిటీ సభ్యులు, ప్రభుత్వ అధికారులు మరి యు కోవిడ్ కేర్ సెంటర్ కు ఆర్థికసహాయం అందజేసి న దాతలకు సామినేని విమలాభాను ఫౌండేషన్ ఆ ధ్వర్యంలో శుక్రవారం జగ్గయ్యపేట పట్టణంలోని ము న్సిపల్ కార్యాలయంలో అభినందన సన్మాన కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా కృష్ణాజిల్లా కలెక్టర్ జె. నివాస్, రాష్ట్ర ప్ర భుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను, సామినేని విమలాభాను ఫౌండేషన్ చై ర్మన్ సామినేని విమలాభాను పాల్గొని కోవిడ్ కేర్ సెం టర్ నందు విశేష సేవలు అందజేసిన డాక్టర్లు, నర్సు లు, కోవిడ్ కేర్ సెంటర్ కమిటీ సభ్యులు, ప్రభుత్వ అ ధికారులు మరియు కోవిడ్ కేర్ సెంటర్ కు ఆర్థికస హా యం అందజేసిన దాతలకు శాలువా, మెమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వి ప్ సామినేని ఉదయభాను మాట్లాడుతూ కోవిడ్ కేర్ సెంటర్ లో విధులు నిర్వహించిన వైద్య సిబ్బంది, న ర్సులు, ప్రభుత్వ అధికారులు, దాతలు ప్రతిఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. సామినేని విమ లాభాను ఫౌండేషన్ ద్వారా కోవిడ్ కేర్ సెంటర్ కురూ. 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అంద జేసిన విషయాన్ని అయన గుర్తు చేశారు.

## రైల్వే కార్మికులకు దంత పరీక్షలు



ఇబ్రహీంపట్నం,ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాపు కార్మికులకు శుక్రవారం దంత వైద్య శిబిరం నిర్వహించారు. సబ్ డివిజన్ ఆసుపత్రి ముఖ్య చికిత్సా అధికారి డాక్టర్ బి.సుమలత ఆధ్వర్యంలో శిరి దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ పి.శ్రీధర్, వైద్య సిబ్బంది రైల్వే కార్మికులకు దంత పరీక్షలు చేశారు. దంతాల ఆరోగ్యంపై తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో డీఎంవో డాక్టర్ ప్రసన్న లక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### నగర పంచాయతీ కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు




నందిగామ,ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: నగర పంచాయతీ కార్యాలయంలో నిర్వ హించిన కో ఆప్షన్ సభ్యులు ఎన్నిక సమావేశంలో ఎ క్స్ అఫీషియో సభ్యుడిగా శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు ,ఈ సమావేశంలో కో ఆప్షన్ సభ్యులుగా ప్రభుత్వ ఉత్త ర్వుల ప్రకారం మైనారిటీల నుండి ఇద్దరిని అందులో ఒక మహిళ ,పరిపాలన విభాగంలో అనుభవం కలిగి న ఒకరిని కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యులు గా ఎన్నుకున్నా రు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు గా మైనారిటీల నుం డి షేక్ జాఫర్ ,షేక్ ఖమురున్నీసా బేగంలను పరిపా లన విభాగం లో అనుభవజ్ఞులైన రిటైర్డ్ ఈవోవై .దాసు లను ఎన్నుకోవడం జరిగిందని ,కో ఆప్షన్ స భ్యులు గా ఎన్నికైన వారు నగర పంచాయతీ అభి వృ ద్ధిలో భాగమై మంచి పేరు తీసుకురావాలని సూచిం చారు అనంతరం కో ఆప్షన్ సభ్యులు గా ఎన్నికైన వా రిని శాసనసభ్యులు నగర పంచాయతీ చైర్మన్ ,కమి షనర్ ,వైస్ చైర్మన్ లు ,కౌన్సిల్ సభ్యులు ఘనంగా సత్కరించారు

## విద్యుదాఘాతంతో పూరిల్లు దగ్ధం



**ఘంటశాల,**ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: విద్యుదాఘాతంతో పూరిల్లు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని కొడాలి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఫైర్ ఆఫీసర్ యన్. రాంబాబు అందించిన వివరాల మేరకు కొడాలి గ్రామానికి చెందిన వి.ఆర్.ఎ కొక్కిలిగడ్డ గోవిందరాజు, మోహనరావుల ఇల్లు అగ్నికి ఆహుతయ్యింది. గాలి లేకపోవటంతో మంటలు ఆర్పగలిగామనీ, లేకుంటే కష్టసాధ్యమయ్యేదన్నారు. ఈ అగ్ని ప్రమాదంలో లక్ష రూపాలయ ఆస్థినష్టం సంబవించినట్లు ఫైర్ ఆఫీసర్ యన్. రాంబాబు తెలిపారు. సంఘటనా స్థలాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి.సుధాకర్, వి.ఆర్వో నాగమల్లేశ్వరి పరిశీలించారు.

# మైలవరం రాజకీయాలను ప్రభావితం చేస్తున్న కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్ భూముల వివాదం

**నియోజకవర్గ ప్రజల మదిలో మెదులుతున్న అనేక సందేహాల పై పొలిటికల్ విశ్లేషణ..**



మైలవరం, ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఈ పేరు వినగానే ప్రజల మనిషి, ప్రజా సేవకుడు, మనసున్న మారాజు, వివాద రహితుడు అనే బిరుదులను అనతి కాలంలో సంపాదించుకున్న నాయకుడు.. కష్టం ఉంటే నేను ఉన్నాను అనే మనస్తత్వం ఉన్న నిస్వార్థ పాలకుడు.. ఇవన్నీ నిన్న మొన్నటి దాకా..కానీ ఇప్పుడు వివాదాల సుడిలోకి కొట్టి మిట్టడుతున్న పొలిటికల్ లీడర్ అనీతివి రహిత పాలన అనే నినాదం తో నిత్యం ప్రజల కోసం అలుపెరుగని ప్రయాణం చేసిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మైలవరం ప్రజలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు.. అయితే ఇటీవల కాలంలో మైలవరం కేంద్రంగా కొనసాగుతున్న రాజకీయ రగడ ఆయన వ్యక్తిత్వాన్ని దిగజారుస్తున్నాయి అనేది ఇప్పుడు చర్చనీయాంశం గా మారింది... రాజకీయంగా పెను దుమారం రేపిన కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్ భూముల వివాదాల నేపధ్యం లో రెడున్నర ఏళ్లుగా ప్రజల మధ్య తిరుగుతూ మంచితనం అనే పునాదులు వేసుకున్న ఎమ్మెల్యే వసంత క్రమంగా సహనం కోల్పోతున్నారు అనే వాదన సాధారణ ప్రజలలో వ్యక్తం అవుతున్న పరిస్థితి... జీ కొండూరు వేదిక గా జరిగిన ఇరు పార్టీల మధ్య వివాదం రాష్ట్ర రాజకీయాలలో పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.. అయితే నిన్న మొన్నటి దాకా వెంటీలేటర్ పై ఉన్నది అనుకున్న పార్టీ ఈ వివాదం తో ఒక్కసారిగా భూస్టింగ్ ఇచ్చినట్లు అయ్యింది.. ఏడాదిన్నర పాటు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అటవీ భూముల వివాదం పై అగ్గి రాజేస్తూనే ఉన్నారు..కానీ ఎమ్మెల్యే వసంత మాత్రం ఇప్పటి వరకు హుందాగా వ్యవహరించారు.. మాజీ మంత్రి ఎన్ని ఆరోపణలు చేసినా పెద్దగా పట్టించుకోకుండా తన ప్రజా ప్రస్థానం నిర్విరామంగా కొనసాగించారు...అయితే కొందరి అత్యుత్సాహం కారణంగా తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలి వానగా మారి రాజకీయ రచ్చ కు దారితీసింది.. ఈ మొత్తం ఎపిసోడ్ ను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న మైలవరం ప్రజలు ప్రస్తుత రాజకీయల పై అంచనా వేసుకుంటున్నారు... మైలవరం లో వార్ వన్ సైడ్ అన్నట్లుగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి...అదంతా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పడిన కష్టానికి ప్రతిఫలం గా చెప్పవచ్చు... కానీ ప్రస్తుతం మైలవరం లో మారిన రాజకీయ సమీకరణాల పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.. అందుకు గల కారణం కూడా లేకపోలేదు.. జీ కొండూరు వేదిక గా ఇరు పార్టీల మధ్య జరిగిన వివాదం లో ఇరు పార్టీల నుండి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు... ఇదే ఉదాహరణ గా పరిగణిస్తున్న మైలవరం ప్రజానీకం టిడిపి బలం పుంజుకుంటోంది అనే వాదన వినిపిస్తోంది... ఈ మొత్తం వివాదం లో ఎమ్మెల్యే వసంత మీడియా సమావేశాలు నిర్వహించి తన నిజాయితీ నీ నిరూపించుకోవడానికి విశ్వ ప్రయత్నం చేయడం ప్రజలను ఆలోచింపజేస్తున అంశం... కానీ జరగాల్సిన డామేజ్ జరిగిందని స్థానిక సంస్థల ఎన్నికలు ఎమ్మెల్యే వసంత ఫ్లేమ్ లో వన్ సైడ్ గా జరిగినప్పటికీ జరగబోయే మున్సిపల్ ఎన్నికలు పోటీ తప్పదు అనేది రాజకీయ విశ్లేషకుల అంచనా... వివాదాలు పరంపర కొనసాగుతున్న తరుణం లో సొంత పార్టీ నేతలు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న పరిస్థితి.. ఇక ఇదే అంశం సోషల్ మీడియా వేదిక గా ఒక ఆసక్తి కర చర్చ నడుస్తోంది... అందులో భాగంగా ఒక కార్యకర్త మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వసంత అన్న వివాద రహితుడు గా ఉండాలని, నిప్పు లేనిదే పొగ రాదు అన్న నానుడు కారణంగా నిజాయితీ పరుడైన ఎమ్మెల్యే వసంత కు తన నిజాయితీ నీ నిరూపించుకోవాల్సి రావడం దురదృష్టకరం అంటూ విచారం వ్యక్తం చేస్తున్నారు.. 90 శాతం మంది ఎమ్మెల్యే వసంత నిజాయితీ గల నేత అని నమ్మినా 10 శాతం కూడా ఆయనను శంకించ కూడదు అంటూ భావోద్వేగానికి లోనవుతున్న పరిస్థితి... జరిగిన వివాదాల కారణంగా ఆ 10 శాతం మైలేజ్ కూడా డ్యామేజ్ కాకూడదు అంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.... మైలవరం నియోజకవర్గం లో ఇప్పటికే రాజకీయంగా తన ఉనికిని చాటుకున్న టిడిపి భవిష్యత్ రాజకీయాల లో క్రియశీలకంగా మారుతుందా... లేక ఎమ్మెల్యే వసంత తన ఏక చత్రాధిపత్యం కొనసాగిస్తారా... వేచి చూడాలి...



## జి.కొండూరులో ముమ్మరంగా ఫాగింగ్

జి.కొండూరు,,ప్రజాపాలన ప్రతినిధి: గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య చర్యలు విస్తృతంగా చేపట్టారు. గ్రామపంచాయతీ సర్పంచ్ మండల అరుణ ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలో దోమల నిర్మూలన కోసం ఫాగింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ అరుణ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మండల అరుణ మాట్లాడుతూ మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ సహకారంతో జి.కొండూరు గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ నివారణ కోసం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. గ్రామ ప్రజలు కూడా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యకరంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. నివాసాల వద్ద మురుగు నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. జి.కొండూరు గ్రామంలో ప్రజలు సమస్యలపై తమకు నేరుగా సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు. తక్షణమే ఆయా సమస్యలకు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని సర్పంచ్ మండల అరుణ హామీ ఇచ్చారు.

## సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సాయం



జి.కొండూరు ,ప్రజాపాలన ప్రతినిధి: కవులూరు గ్రామంలో షేక్ సర్దార్ అనే లబ్దిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 22,000 రూపాయల ఆర్థిక సహాయం మంజూరైంది. దీనికి సంబంధించిన చెక్కును వైయస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కవులూరు పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు గొట్టుముక్కల ఓంకార్ బాబు ఆధ్వర్యంలో ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గొట్టుముక్కల ఓంకార్ బాబు మాట్లాడుతూ ఆర్థిక సాయం మంజూరు చేసిన ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజలకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ నిరంతరం సేవలందిస్తూ ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మైలవరం నియోజకవర్గ ప్రజలకు లభించిన వరం అని గొట్టుముక్కల ఓంకార్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండా సత్యవేదం, బొర్రా నరేంద్ర, ఈలప్రోలు శ్రీనివాసరావు, కార్యదర్శి ఐ.రామచంద్రరావు, గ్రేడ్ 5 కార్యదర్శి దివ్య తదితరులు పాల్గొన్నారు.

## పులిచింతల బ్యారెజ్‌కు ఎలాంటి ప్రమాదం లేదు: నారాయణ రెడ్డి



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి :గత 5 వ తారీఖు తెల్లవారుఝామున పులిచింతల ప్రాజెక్టు 16వ నంబర్ గేట్ వద్ద సాంకేతిక సమస్యలు తలెత్తి విరిగిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ చీఫ్ నారాయణ రెడ్డ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "రాత్రి 3:30 సమయంలో గేట్లు ఎత్తుతున్న సమయంలో సాంకేతిక సమస్య తలెత్తింది. మెయిన్ గడ్డర్ విరిగిపోవడంతో.. సపోర్ట్ రోప్ థ్రెడ్‌లు తెగిపోయి గేటు నదిలో పడిపోయింది. సెకన్ల వ్యవధిలోనే అంతా జరిగిపోయింది" అని తెలిపారు.

## నందమూరు సొసైటీకి ఉత్తమ పురస్కారం



పెడన,ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: రైతులకు సేవలందించటంలో 2020-21 సంవత్సరానికిగాను ముందంజలో నిలిచిన మండలంలోని నందమూరు విశాల సహకార పరపతి సంఘం రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. 59వ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం విజయవాడలో ఆప్కాబ్ నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కురసాల కన్నబాబు, ఆప్కాబ్ ఛైర్‌పర్సన్ ఝాన్సీరాణి ఈ పురస్కారాన్ని సొసైటీ అధ్యక్షుడు తాతా ఉమా బ్రహ్మవిష్ణుమహేశ్వరరావు, సీఈవో యార్లగడ్డ రామ్మోహనరావుకు అందజేశారు. 1958 మార్చి 4న నందమూరు కేంద్రంగా కార్యకలాపాలను ప్రారంభించిన ఈ సొసైటీ దశలవారీగా అభివృద్ధి చెంది మల్టీ సర్వీస్ సెంటర్‌గా రూపాంతరం చెందింది. ఈ సొసైటీ బ్యాంకింగ్ కార్యకలాపాలను నిర్వహించటం ద్వారా రైతుల ఆదరణ పొందింది. లాకర్ల సౌకర్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. నందమూరు, దేవరపల్లి, జింజేరు, మడక, కాకర్లమూడి, శింగరాయపాలెం, బల్లిపర్రు గ్రామాల్లోని రైతులకు పంట రుణాల జారీలో ముందంజలో నిలిచింది.దాదాపు రూ. 1.05 కోట్లతో సొంత భవనాన్ని సమకూర్చుకుని, నందమూరులో ఏసీ కల్యాణ మండపాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. దాదాపు రూ. 4.96 కోట్ల డిపాజిట్లు 1,194 మంది సభ్యులుగా ఉన్న ఈసొసైటీ పలుమార్లు జిల్లాస్థాయిలో ఉత్తమ సేవా పథకాలను సాధించింది. రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించటంపై సొసైటీ అధ్యక్షుడితో పాటు పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతులకు బ్యాంకింగ్ సేవలను మరింత విస్తృతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అధ్యక్షుడు మహేశ్వరరావు తెలిపారు.

## ఆగస్టు 9 న మండల , పట్టణ కేంద్రంలో జరిగే సేవ్ ఇండియా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి:సిఐటియు మండల కార్యదర్శి మహేష్



కొండపల్లి,ప్రజాపాలన ప్రతినిధి:కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన 3 వ్యవసాయ చట్టాలు రద్దు చేయాలని , విద్యుత్ సంస్కరణల బిల్లు వెనక్కి తీసుకోవాలని , ప్రభుత్వ రంగ సంస్థల , వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణను, కార్మిక ఉపాధికి అటంకం కలిగించే , ఉద్యోగ భద్రతా కల్పించలేని యాజమాన్య అనుకూల చట్టాలను ఉపసంహరించుకోవాలని, తెల్లరేషన్ కార్డు కుటుంబలకు 7500/- రూ ఆర్థిక సాయం అందించాలని , ఉపాధి హామీ పని దినలు పెంచాలని , కరోనా నియంత్రిచటంలో విఫలం మైన కేంద్రం వ్యాక్సిన్ ఆలస్యం చేయటం వల్లే లక్షల ప్రజల ప్రాణాలు ఆక్సిజన్ లేక మృత్యువాత పడ్డారని , పెరిగిన నిత్యావసర ధరలు , పెట్రోల్ , డిజిల్ , గ్యాస్ ధరలు తగ్గించాలని ఆందోళన చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తగ్గించకపోవటం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొండపల్లి ఇండస్ట్రీయల్ ఏరియాలో ఆగస్టు 9 న క్విట్ ఇండియా స్పూర్తితో సేవ్ ఇండియా , సేవ్ అగ్రీకల్చర్ , సేవ్ డెమొక్రసి కార్యక్రమాని జయప్రదం కోరుతూ ఈరోజు కరపత్రాల పంపిణి విస్తృతంగా జరిగింది.ఆగస్టు 9 న ఇబ్రహీంపట్నం మండల యం ఆరో వో కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నాట్లు తెలిపారు.

## వాహనాల దొంగ ఆటకట్టించిన నాగాయలంక పోలీసులు



మచిలీపట్నం - ప్రజాపాలన ప్రతినిధి- అవనిగడ్డ నియోజకవర్గం నాగాయలంకలో ద్విచక్ర వాహనాల దొంగను అరెస్ట్ చేసిన నాగయలంక పోలీసులు. 6 మోటార్ సైకిల్ వాహనాలు స్వాధీనం. జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ వారి ఆదేశానుసారం వాహనాల తనిఖీలో భాగంగా నాగాయలంకలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసులు. ఈ సందర్భంగా తిరుమాని స్వామి అనే ఒక వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండగా అతనిని గమనించిన పోలీసులు వెంబడించి పట్టుకున్నట్లు. పోలీసుల విచారణలో కృత్తివెన్ను మండలం ఇన్తేరు గ్రామానికి చెందిన వ్యక్తిగా ,ఇతను మోటార్ సైకిల్ దొంగగా విచారణలో తేలింది. ఇతని వద్ద నుండి అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మచిలీపట్నం, బంటుమిల్లి ,పెడన పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులకు సంబంధించిన 270000 విలువ కలిగిన 5 బైకులు ఒక మోపెడ్ నుస్వాధీనం చేసుకున్నట్లు అవనిగడ్డ డిఎస్పీ మహబూబ్బాషా విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. కేసును పరిష్కరించడంలో చొరవ చూపిన పోలీస్ సిబ్బందికి డిఎస్పి రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ సిఐ భీమేశ్వర రవికుమార్ నాగాయలంక ఎస్సై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటితేనే భావితరాలకు ప్రాణవాయువు : ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి



గోనెగండ్ల,ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: గోనెగండ్ల మండల పరిధిలోని పుట్టపశం గ్రామంలో ఉపాధి హామీ (%చీ=జు+ూ%) శాఖ ఆద్వర్యంలో ఆకుపచ్చని ఆంధ్రావని మన లక్ష్యం - "జగనన్న పచ్చ తోరణం" 72వ వనమహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మన ప్రియతమ నాయకులు, రైతు బిడ్డ, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" గారు హాజరయ్యారు. మొదటగా మొక్కలను నాటి నీళ్ళు పోశారు. అందులో భాగంగా మొక్కల సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" గారు మాట్లాడుతూ ప్రస్తుతం కరోనా కారణంగా మానవాళికి ఆక్సిజన్ ఎంత అత్యవసరం అయిందో తెలిసిందన్నారు. రాబోయే రోజుల్లో మొక్కలు పెంచకపోతే భావితరాల మానవాళికి ముప్పు తప్పదన్నారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపునకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న గారు పచ్చతోరణం పథకాన్ని శ్రీకారం చుట్టి పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనం పెంపునకు కృషి చేస్తున్నారన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే పర్యావరణాన్ని పరి రక్షించు కోవాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఓ బోజ్జన్న గారు, ఇసీ ఉస్మాన్ సాబ్ గారు, గ్రామ సర్పంచ్ నరస్మింహ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ ఆహ్మద్ గారు, బాస్కర్ రెడ్డి, గోవింద్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు సయ్యద్ చాంద్, వడ్డె రంగన్న పాల్గొన్నారు.

## కోడూరు రెడ్ క్రాస్ వారి సేవలు అభినందనీయం



కోడూరు -ప్రజాపాలన ప్రతినిధి :కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామ సచివాలయంలో 104 సంచార వైద్యశాల క్యాంపు నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా కోడూరు మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి తరపున వైద్య సిబ్బందికి తల్లులకు ఉల్లిపాలెం సచివాలయం వద్ద జరిగే కరోనా వ్యాక్సినేషన్ కోసం వచ్చినా వారికి వైద్య సిబ్బందికి సచివాలయ సిబ్బందికి వాలంటీర్లకు కోడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని స్వతంత్రపురం గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్య సిబ్బందికి రోగులకు పెద్ద ఎత్తున మాస్కులు ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కోడూరు మండలం రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు ,, కోశాధికారి తోట నాగగోపి, సభ్యులు రేపల్లె యోగ ప్రకాష్, జొన్నా రవిశంకర్, కొండవీటి సురేష్ , గోన వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అందరూ తప్పనిసరిగా కోవిడ్ వ్యాక్సిన్లు వేయించుకోండి.. కరోనా మహమ్మారి ని తరిమి కొట్టండి: మలక్ బషీర్



కంచికచర్లఆగష్టు6ప్రజాపాలన: మండలంలోని పెం డ్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం నాడు 70 మందికి కోవిడ్ వ్యాక్సి న్లు వేయడం జరిగిందని పి హెచ్ సి డాక్టర్ జెస్సి, ఎం పీపీ అభ్యర్థి మాలక్ బషీర్ తెలియజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ 45 సంవత్సరాలు దాటి న ప్రతి ఒక్కరు కోవిడ్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వే యుంచుకొవలని అన్నారు. మొదటి డోసు వేయించు కొని 84 రోజులు పూర్తి అయిన వారికి కరోనా వ్యాక్సి న్ రెండవ డోసు వేయించుకోవాలని, ఫ్రంట్ లైన్ వారి యర్స్ కూడా తప్పకుండా కరోనా వ్యాక్సిన్ వేయిం చుకోవాలని అన్నారు.కరోనా వైరస్ థర్డువే ముప్పు వుండవచ్చును అని కేంద్ర ప్రభుత్వం హెచ్చరిస్తున్న తరుణంలో ఐదు సంవత్సరాలలోపు పిల్లల తల్లులు గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకో వా లని అన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మాస్క్ లు ధరించాలని, సబ్బు లేదా శానిటైజర్ తో చేతుల ను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలి అని రద్దీగా ఉ న్న ప్రదేశాలలో అప్రమత్తంగా ఉంటూ భౌతిక దూరం పాటిస్తూ ఉంటే కరోనా ఉధృతిని అదుపు చేయ వ చ్చునని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జెర్సీ మరి యు బషీర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి హె చ్ సి నర్సు కృష్ణవేణి ఆశావర్కర్లు ఎ యన్ యం లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని లారీ డ్రైవర్ దుర్మరణం

ఇబ్రహీంపట్నం,ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం జరిగిన ప్రమాదంలో లారీ డ్రైవర్ దుర్మరణం చెందాడు. పోలీసుల కథనం ప్రకారం కేతనకొండ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ పులి.విజయ్ కుమార్ (38) హెటల్ లో టీ తాగేందుకు రోడ్డు దాటుతుండగా విజయవాడ వైపు నుంచి వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆగకుండా వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# వాడరేవును అభివృద్ధికి నమూనాగా తీర్చిదిద్దుతా ఎమ్మెల్యే కరణం

- బలరాంకు మద్దతు ప్రకటించిన వాడరేవు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు



చీరాల(ఒంగోలు) ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: వాడరేవు సమస్యలు పరిష్కరించి, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి కి నమూనాగా తీర్చిదిద్దుతానని, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం వాడ్రేవు కి చెందిన మాజీ ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి ని కలిసి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరాంకృష్ణమూర్తి మాట్లాడుతూ, ఇంత మంది గ్రామస్తులు, నాయకులు తనకు మద్దతు ఇచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావడం హర్షణీయమన్నారు. చీరాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఇందులో ప్రాంతాలు, కులాలు, మతాలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు, పేదలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాడరేవు ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి జరిగితే, ఎంతోమందికి ఉపాధి లభిస్తుందన్నారు. మత్స్యకారులకు ఇబ్బందులు లేకుండా, వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి ప్రజలకు మెరుగైన జీవన విధానాన్ని అందించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామస్తులు ఐక్యంగా ఉంటూ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మద్దతు పలికిన పలువురు నాయకులు మాట్లాడుతూ, గతంలో వాడరేవు తోపాటు తీర ప్రాంతంలో ఎప్పుడు ఘర్షణలు జరిగేవని తెలిపారు. బలరామకృష్ణమూర్తి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత, తీర ప్రాంతం మొత్తం శాంతి భద్రతలు నెలకొంటున్నాయని, అందరూ సుఖ సంతోషాలతో ఉంటున్నారని చెప్పారు. బలరాం నాయకత్వాన్ని బలోపేతం చేసి వాడ్రేవు తో పాటు చీరాల మరింతగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో, తాము బలరామ కృష్ణమూర్తికి మద్దతు ఇస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే కు తాము అండగా ఉంటామని ఆయన వెంటే నడుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అక్కల శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి, శివారెడ్డి, నాగరాజు శివ కృష్ణ, కావూరి నాగేశ్వరరెడ్డి, నాగభూషణం, గడ్డం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మా రెడ్డిని సత్కరించిన మేయర్ కావటి

పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిశాసన మండలి మాజీ చీఫ్ విప్ శ్రీ ఉమ్మా రెడ్డి వెంకటేశ్వర్లు ని లిగుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడులి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య నివాస గృహంలో ఉమ్మా రెడ్డిని కలిసిన కావటి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఉమ్మా రెడ్డి ని శాలువాతో సత్కరించి జ్ఞాపికనులి అందజేశారు. ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కిలారి వెంకట రోశయ్య పాల్గొన్నారు.

## చీరాల మున్సిపల్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఉపాధ్యాయుల ధర్నా

చీరాల(ఒంగోలు) ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లవద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించవలసిందిగా పిలుపు నిచ్చింది. అందులో భాగంగా చీరాల మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ ఉపాధ్యాయులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ శాఖ కోశాధికారి సిహెచ్ వెలుగొండారెడ్డి అధ్యక్షత వహించారు. మున్సిపల్ పాఠశాలలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలి, మునిసిపల్ ఉన్నత పాఠశాలలలో ఉన్న సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ పోస్టులు అప్గ్రేడ్ చేయాలి, మిగిలిఉన్న పండిట్ పోస్టులు కూడా అప్గ్రేడ్ చేయాలి, అన్ని ఖాళీ పోస్టులలో ప్రమోషన్లు ఇవ్వాలి, విద్యాశాఖలో వలనే ప్రతి నెలా ప్రమోషన్స్ ఇచ్చేలా తగు ఉత్తర్వులు ఇవ్వాలి, విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యేలోపు షెడ్యూల్ ప్రకటించి మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు జరపాలి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు డ్రాయింగ్ పవర్ కల్పించాలి, ప్రతి మున్సిపాలిటీకి అర్బన్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పేరుతో పోస్టులను, మున్సిపల్ కార్పొరేషన్లకు డిప్యూటీ డీఈవో స్థాయి పోస్టులను మంజూరు చేసి సర్వీస్ రూల్స్ లో చేర్చాలి. సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలి, 500 పైబడి రోల్ గల అన్ని మున్సిపల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ కోర్సు ప్రారంభించాలి, మొదలైన డిమాండ్లతో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో, చీరాల పట్టణంలోని మున్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇందులో మహిళా ఉపాధ్యాయులు సైతం అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శులు షేక్.జానిబాషా, జి.సూరిబాబు, ఎయిడెడ్ కన్వీనర్ కుర్రా శ్రీనివాసరావు, జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రా రామారావు,




పట్టణశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ రాజేష్, ఎస్.వి.సుబ్బారెడ్డి, సహధ్యక్షులు సయ్యద్ జానిబాషా, జిల్లాకార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఖాసీం, చీరాల మండల శాఖ ప్రధానకార్యదర్శి బి.భిక్షాలుబాబు, వేటపాలెం మండల శాఖ ప్రధానకార్యదర్శి వీరప్రసాద్, సిఐటియు నాయకులు వసంతరావు, సీనియర్ నాయకులు కె.వీరాంజనేయులు, బి.పిచ్చయ్య, వై.గాంధీ, సిహెచ్.సుబ్బారెడ్డి, కె.ఎస్.కుమార్, కె.సుబ్బారావు, సిపిఎస్ కన్వీనర్ టి.జనార్ధనరావు, మనోరంజని, పి.వి.ఎన్. పద్మావతమ్మ, రాణెమ్మ, హైమవతి, లలితప్రియ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మునిసిపల్ మేనేజర్ పి.లక్ష్మయ్య ధర్నా శిబిరాన్ని సందర్శించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని, స్థానిక సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## సచివాలయం ఆకస్మిక తనిఖీ చేసిన నగర పాలక సంస్థ కమిషనర్




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి:ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలను తప్పనిసరిగా నోటీసు బోర్డులో చూపించాలని, పథకాన్ని నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందని నగర పాలక సంస్థ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రకాష్ నగర్ నందలి 268 %డ% 269 సచివాలయాలను కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు పట్టిక, మూవ్‌మెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అధికారులు సమయపాలన పాటించాలని తెలిపారు. సచివాలయంలోని రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగుల హాజరు శాతం, సచివాలయానికి వచ్చే ప్రజల సమస్యలపై వచ్చే దరఖాస్తులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.




## వాసవికుటుంబ సురక్షా పథకం చెక్కుల అందజేత

ఒంగోలు ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: : సామాజిక సేవారంగంలో ప్రతిష్టాత్మకమైన వాసవిక్లబ్స్ అంతర్జాతీయ సంస్థ ద్వారా, ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయల విలువగల సేవలను సమాజంలోని అన్ని వర్గాలు,వర్ణాల వారికి అందిస్తూ ఉన్నతమైనతమ సేవలతో, ప్రజల హృదయాలకు చేరువైన సంస్థయని, అట్టి క్లబ్స్‌లో సభ్యులుగా ఆర్యవైశ్యులు లక్షకు పైగా ఉన్నారని, ఆ సభ్యుల ఆర్థికఉన్నతికి సంస్థ నిర్వహిస్తున్న పథకం, వాసవి కుటుంబ సురక్షా పథకం (వికేయస్పి) అని, ఏ సామాజిక సేవాసంస్థా నిర్వహించలేని పథకం, వాసవిక్లబ్స్ నిర్వహిస్తుందని, శిద్దా సూర్యప్రకాశరావు తెలిపారు. వాసవి కుటుంబ సురక్షా పథకంలో సభ్యులైన వాసవియన్లు అకాలమృత్యువు బారిన పడినప్పుడు, వికేయస్పిలోని మిగత సభ్యులు తలా వంద రూపాయలు లేక గరిష్టముగా ఆ కుటుంబమునకు, ఆరు లక్షల రూపాయలను,ఒకవేళ అపాయకరమైన మరణం సంభవిస్తే తలా రెండు వందల రూపాయలు చొప్పున అందించి ఆర్థిక వెన్నుదన్నుగ నిలవడమనే బృహత్ పథకమును, 2013లో అప్పటి క్లబ్స్ అంతర్జాతీయ అధ్యక్షులు అయితా రాములు ప్రవేశ పెట్టారని,అప్పటి నుండి కోట్లాది రూపాయలను మరణించిన సభ్యుని కుటుంబాలకు అందించామని, నేటి కరోనా వలన మరణించిన వారికి సైతం ఈ పథకం అమలు చేస్తూ ఉన్నామని, వాసవిక్లబ్స్ అంతర్జాతీయ సేవా సంస్థ ఉపాధ్యక్షులు శిద్దా సూర్యప్రకాశరావు తెలిపారు.ప్రతి ఆర్యవైశ్య కుటుంబము నుండి యువకులు, యువతులు, వాసవిక్లబ్స్‌లో చేరి సమాజానికి తగు సేవలను చేయాలని ఆహ్వానించారు.నగరంలోని శిద్దా.సూర్యప్రకాశరావు కార్యాలయములో జరిగిన సమావేశములో, వాసవి క్లబ్ స్వర్ణ చెక్కు ,మరణించిన ఇద్దరు వికెయస్పి సభ్యుల నామినీలకు, ఐదులక్షల విలువగల వికెయస్పి చెక్కులను అందించారు. ఈ సమావేశములో, ఐ.ఈ.సి.ఆఫీసర్స్ మల్టిపులే వైస్ ప్రెసిడెంట కొంజేటి.వెంకటసురేష్‌బాబు, అడిషనల్ కోశాధికారులు, అమరావెంకట సుబ్బారావు, కనమర్లపూడి హరిప్రసాదరావు, గర్లపాటి బ్రహ్మానందం, కొనాల వెంకటసుదర్శనం, వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ ఊటుకూరి బాల వెంకట సత్యనారాయణ మరియు కార్యదర్శి తమ్మన పవన్ కుమార్, కోశాధికారి అమరా వేణు, వైస్‌గవర్నర్ దొగుపర్తి బాలకృష్ణ, రీజియన్ చైర్మన్ గుర్రం రంగనాథ్, రీజియన్ సెక్రటరీ మువ్వల.నాగరాజు, వాసవిక్లబ్ ఒంగోలు కెసిజియఫ్ యూత్‌అధ్యక్షులు చలువాది బాలసుబ్రమణ్యం,కార్యదర్శి, కోశాధికారి, క్లబ్ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 9న సేవ్ ఇండియా ఆందోళన కార్యక్రమం




చీరాల(ఒంగోలు) ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: : ఆగస్టు 9నజరిగే క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో జరిగే కార్యక్రమాల నిర్వహణలో భాగంగా, ప్రజాసంఘాలు,రాజకీయపార్టీలు,ట్రేడ్ యూనియన్ ల ఆధ్వర్యంలో చీరాలలో కార్యక్రమ సన్నాహక సమావేశం,చీరాల ఏఐటియుసి కార్యాలయంలో జరిగింది.అన్ని రాజకీయ పార్టీలు ,ప్రజాసంఘాలు,ట్రేడ్ యూనియన్ల నాయకులు పాల్గొని వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 9న సేవ్ ఇండియా ఆందోళన కార్యక్రమం చేయాలని తీర్మానించారు. రాష్ట్రానికి తలమానికమైన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకొనుట, వ్యవసాయ చట్టాలను రద్దు, , 2021 విద్యుత్ సంస్కరణలు అడ్డుకుందాం, రైతు పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం, రైతు రుణ విమోచన చట్టం కోసం నడుం బిగిద్దాం. ఈ కార్యాచరణతో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్యక్రమాలు, 9వ తారీఖున నిరసన ప్రదర్శన మరియు ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బత్తుల శామ్యూల్, బాబురావు, సిపిఐ నాయకులు మేడ వెంకట్రావు, సిపిఎం నాయకులు బాబురావు, వసంతరావు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, బలహీన వర్గాల సమాఖ్య నాయకులు గోశాల ఆశీర్వాదం, చేనేత నాయకులు మాచర్ల మోహన్ రావు , బీరక పరమేష్, ఊటుకూరి వెంకటేశ్వర్లు, కుమార్ , రావూరి వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు ఎన్నో సంక్షేమపథకాలను ప్రవేశపెట్టిన ఘనత, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కింది



చీరాల(ఒంగోలు) ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: : దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే, ప్రత్యేకించి మహిళామణులకు చేయూతనందించేందుకు, ఎన్నో సంక్షేమపథకాలను ప్రవేశపెట్టిన ఘనత, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని, వైసిపియువనేత,28వ వార్డు కౌన్సిలర్ కీర్తి వెంకట్రావు అన్నారు. చీరాలనియోజకవర్గంలో తల్లిపాలవారోత్సవాల కార్యక్రమంలో భాగంగా, చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 28,29 మరియు 32వ వార్డులో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకి ముఖ్య అతిథులుగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు 28వ వార్డు కౌన్సిలర్ కీర్తి వెంకట్రావు, 29వ వార్డు కౌన్సిలర్ బత్తుల అనిల్, 32వ వార్డు కౌన్సిలర్ గొట్టిపాటి ఎబినేజర్ హాజరయ్యారు. బాలింతలకు, గర్భిణీలకు సంబంధిత పోషక పదార్థాల కిట్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా, మహిళామతల్లులకు, ఎన్నో పథకాలను ప్రవేశ పెడుతున్నారన్నారు. ఎమ్మెల్యే కరణం బలరాం, ఆయన తనయులు కరణం వెంకటేష్, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా, చేస్తున్న కృషి



స్ఫూర్తిదాయకం అన్నారు. నిరంతరం నియోజకవర్గం మొత్తం పర్యటిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి వారు చూపిస్తున్న చొరవ, ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా, తక్షణమే స్పందించే వారి తత్వం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో బి.నాగమణి,ఫుడ్ ఇన్స్పెక్టర్ అర్జున్,అంగన్వాడీ టీచర్లు బి.అంజనీదేవి,యం.మహాలక్ష్మి, వి.విజయలక్ష్మి, పి.ఉషారాణి పాల్గొన్నారు.

## క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్‌గా బైరెడ్డి సిద్ధార్థరెడ్డి



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్‌గా బైరెడ్డి సిద్ధార్థరెడ్డి శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. క్రీడాశాఖ మంత్రి అవంతి శ్రీనివాస్.. సిద్దార్ద్ రెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రి అనిల్ కుమార్ యాదవ్, కర్నూల్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైరెడ్డి సిద్దార్ద్ రెడ్డి మాట్లాడుతూ.. "నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకాన్ని నిలబెడతాను. రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేస్తాను. నందికొట్కూరు నియోజకవర్గ ప్రజలకు నా కృతజ్ఞతలు" అని అన్నారు.కాగా, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కర్నూలు జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ గెలుపునకు బైరెడ్డి కీలక పాత్ర పోషించారు. పాదయాత్ర సమయంలో నందికొట్కూరు ప్రచార సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. బైరెడ్డి తన మనసులో ఉన్నాడని, అధికారంలోకి వచ్చాక కచ్చితంగా మంచి ప్రాధాన్యత గల పదవి ఇస్తానని హామీ ఇచ్చారు. సిద్ధార్థరెడ్డికి నామినేటెడ్ పోస్టు.. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ పదవిని ఇచ్చి హామీ నిలబెట్టుకున్నారు.

## వైసీపీలో భయం మొదలైంది



అమరావతి, ఆగష్టు 06, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని బీజేపీ కూల్చగలదని భయం ఆ పార్టీ నాయకులలో మొదలైందని బీజేపీ నేత లంకా దినకర్ అన్నారు. పాలనలో తప్పులు చేసే వారికే భయం ఉంటుందన్నారు. జగన్ తప్పు చేస్తున్నారు కాబట్టే భయపడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కాషాయ కండువా విలువ కసాయిలకు తెలుసా అని ఆయన ప్రశ్నించారు. ముందు ఉద్యోగులకు జీతాలు చెల్లించి మాట్లాడాలని వైసీపీ నాయకులకు ఆయన చురకలంటించారు. అప్పులతో రాష్ట్రాన్ని పాతాళంలోకి నెట్టారని లంకా దినకర్ ఆరోపించారు.

## ఫ్యాన్స్ ని బ్యూటిఫుల్ రిక్వెస్ట్ అడిగిన మహేష్.!



మన దక్షిణాట ఉన్న సినిమా ఇండస్ట్రీ ప్రతీ దాంట్లో ఉన్న స్టార్ హీరోలను దైవం కన్నా ఎక్కువగా తమ అభిమానులు కొలుస్తారు అన్నది అందరికీ తెలుసు. అలాంటిది వారి అభిమాన హీరో బర్త్ డే వస్తుంది అంటే ఇక అక్కడ నుంచి వారి అభిమానులు చేసే హంగామా కూడా ఇంకో లెవెల్లో ఉంటుంది.కానీ ఆ అభిమానులను సరైన మార్గంలో నడిపించే హీరోకే మరింత గౌరవం కూడా దక్కుతుంది. మరి ఇప్పుడు మహేష్ కూడా అదే చేసారు. రానున్న ఆగష్టు 9న తన బర్త్ డే సందర్భంగా మహేష్ అభిమానులు భారీ ప్లానింగ్స్ వేసి పెట్టుకున్నారు. అయితే మరి ఆ స్పెషల్ డే కి తన పై ఉన్న ప్రేమను మరోరకంగా చూపించమని బ్యూటిఫుల్ మెసేజ్ అండ్ రిక్వెస్ట్ ని అడిగారు. "ప్రకృతిని పచ్చగా సమతుల్యంగా ఉంచాలన్నా కాలుష్యాన్ని తగ్గించాలన్నా విత్తనాలు నాటి మొక్కలను పెంచి సాధ్యం చెయ్యండి ఇలా మీరు నా మీద ఉన్న మీ ప్రేమను వ్యక్తపరచండి" అని మహేష్ తన అభిమానులకి ఈ విన్నపం అందించారు. ప్రస్తుతం మహేష్ నటిస్తున్న "సర్కారు వారి పాట" బ్లాస్టర్ అప్డేట్ కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# చిరంజీవి చెల్లెలుగా మహానటి ఫిక్స్..?



మెగాస్టార్ చిరంజీవి మలయాళ 'లూసిఫర్' తోపాటుగా తమిళ 'వేదాళం' చిత్రాన్ని కూడా రీమేక్ చేయనున్న సంగతి తెలిసిందే. మెహర్ రమేష్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కనుంది. ఇది సిస్టర్ సెంటిమెంట్ తో కూడిన కమర్షియల్ సినిమా. మెహర్ ఈ స్క్రిప్ట్ మీద దాదాపు మూడేళ్ళుగా వర్క్ చేసి చిరు ఇమేజ్ కు తగినట్లు కొన్ని మార్పులు చేర్పులు చేశారని తెలుస్తోంది. త్వరలోనే ఈ చిత్రాన్ని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారు. అయితే ఈ చిత్రంలో చిరంజీవి చెల్లెలి పాత్రలో ఎవరు నటిస్తారనేది ఆసక్తికరంగా మారింది.'వేదాళం' రీమేక్ ప్రాజెక్ట్ గురించి క్లారిటీ వచ్చినప్పటి నుంచే ఇందులో చిరు సోదరి పాత్రలో నటించే హీరోయిన్ గురించి చర్చలు జరిగాయి. అందులోను సాయి పల్లవి - కీర్తి సురేష్ వంటి స్టార్ హీరోయిన్ల పేర్లు ప్రముఖంగా వినిపించాయి. కీర్తి సురేష్ అయితేనే మెగాస్టార్ సిస్టర్ రోల్ కి బాగుంటుందని భావించిన మెహర్ రమేష్.. ఏడెనిమిది నెలలుగా ఆమెను ఒప్పించడానికి ట్రై చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ఇప్పుడు 'మహానటి' హీరోయిన్ ని ఒప్పించగలిగారని ఫిలిం సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. దీని కోసం అమ్మడు భారీ రెమ్యూనరేషన్ అందుకోనుందని అంటున్నారు.'వేదాళం' ఒరిజినల్ వెర్షన్ లో అజిత్ కు జోడీగా శృతిహాసన్ నటిస్తే.. చెల్లెలుగా లక్ష్మీ మీనన్ కనిపించింది. ఇప్పుడు మెగా రీమేక్ లో లక్ష్మీ మీనన్ పాత్రలో కీర్తి కనిపించనుందని అంటున్నారు. ఇందులో నిజమెంతో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే. కీర్తి సురేష్ ఇప్పటికే 'అన్నాత్తే' చిత్రంలో రజినీకాంత్ కూతురిగా నటిస్తోందని టాక్ ఉంది. ఇక తెలుగులో మహేష్ బాబు - పరశు రామ్ పెట్లా కాంబోలో రూపొందుతున్న 'సర్కారు వారి పాట' చిత్రంలో కీర్తి హీరోయిన్ గా చేస్తోంది.ఇదిలా ఉంటే 'ఆచార్య' సినిమా టాకీ పార్ట్ షూటింగ్ పూర్తి చేసిన చిరంజీవి.. మోహన్ రాజా దర్శకత్వంలో 'లూసిఫర్' రీమేక్ కు మొదలు పెట్టడానికి సన్నాహాలు చూస్తున్నారు. ఇదే క్రమంలో నవంబర్ నుంచి 'వేదాళం' చిత్రాన్ని స్టార్ట్ చేసి రెండు రీమేక్ లను సమాంతరంగా షూట్ చేసే అవకాశాలు ఉన్నాయని టాక్. చిరు బర్త్ డే సందర్భంగా ఆగస్ట్ 22న దీనిపై ఓ క్లారిటీ రావొచ్చు. అలానే 'ఆచార్య' విడుదల తేదీ ప్రకటన కూడా ఉండొచ్చు.ఇకపోతే 'శక్తి' 'షాడో' వంటి డిజాస్టర్స్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని మెహర్ రమేష్ చేయబోయే చిరంజీవి సినిమాపై అందరి దృష్టి ఉంది. మరి మెగా రీమేక్ తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టి మెహర్ ఫ్లాప్ దర్శకుడనే ముద్ర తొలగించుకుంటాడేమో చూడాలి.

# వెంకీ ఫస్టులుక్ తోనే పడగొట్టేశారట!



విజయ్ కి ఫైట్ మాస్టర్ గా మంచి పేరు ఉంది. సుదీర్ఘమైన తన ప్రయాణంలో చాలామంది స్టార్ హీరోల సినిమాలకు ఆయన పని చేశారు. ఇటీవల వచ్చిన 'నారప్ప' సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్ ను కూడా ఆయనే కంపోజ్ చేశారు. తాజా ఇంటర్వ్యూలో ఆయన 'నారప్ప' సినిమాను గురించి మాట్లాడారు. "ఇది 'అసురన్' రీమేక్ అనే విషయం అందరికీ తెలిసిందే. నేను 'అసురన్' చూశాను. నాకు ధనుశ్ అంటే చాలా ఇష్టం .. ఆయన చాలా మంచి ఆర్టిస్ట్. ఈ సినిమాను వెంకటేశ్ గారితో రీమేక్ చేస్తున్నారని తెలిసినప్పుడు ఇది ఆయనకి సెట్ అవుతుందా? అనే ఒక డౌట్ వచ్చింది.అలాంటి సమయంలోనే ఈ సినిమాకి సంబంధించిన వెంకటేశ్ గారి లుక్ రిలీజ్ చేశారు. ఆ లుక్ చూడగానే ఆయన ఆ పాత్రను ఓన్ చేసుకున్నారనే విషయం నాకు అర్థమైపోయింది. ఫస్టు లుక్ తోనే ఆయన అందరినీ పడగొట్టేశారు. ఆయన తప్పకుండా ది బెస్ట్ ఇస్తారని అనుకున్నాను .. అదే జరిగింది కూడా. తమిళంలో కంటే వెంకటేశ్ గారు బెస్ట్ ఇచ్చారు .. అందులో డౌటేలేదు. ఈ సినిమాలో వెంకటేశ్ గారు ఓల్డ్ గెటప్ లోను .. యంగ్ లుక్ లోను కనిస్తారు. అక్కడ తేడా కొట్టకపోవడానికి కారణం వెంకటేశ్ గారికి గల అనుభవమే. 'జయం మనదేరా' వంటి సినిమాలో ఆయన ఆ తరహా పాత్రలను చేసి ఉన్నారు కాబట్టి తేలికగా మెప్పించగలిగారు.ఇక దర్శకుడిగా శ్రీకాంత్ అడ్డాల ఈ తరహా సినిమాను డీల్ చేయగలడా? అనే ఒక టెన్షన్ నాకు ఉండేది. కానీ ఆయనతో కలిసి మాట్లాడుతున్నప్పుడు .. చర్చలు జరుగుతున్నప్పుడు ఆయన చేసిన సూచనలు .. తీసుకున్న జాగ్రత్తలు చూసిన తరువాత నాకు నమ్మకం పెరుగుతూ వచ్చింది. సురేశ్ బాబు .. వెంకటేశ్ ఆయనని నమ్మి ఆయన చేతిలో ఈ ప్రాజెక్టును ఎందుకు పెట్టారనేది నాకు అర్థమైంది. ఆయన కనుకనే ఆ కథను అలా డీల్ చేయగలిగాడని నేను అనుకుంటున్నాను. కొన్ని చోట్ల ఆయన ఎమోషన్ తో కూడిన సున్నితమైన డైలాగ్స్ రాసుకున్నారు .. అవి చాలా బాగున్నాయి. కచ్చితంగా ఆయనకి హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే.ఈ సినిమాలో 'బావి' దగ్గర ఫైట్ సీన్ నాకు బాగా ఇష్టం. అక్కడ ప్రియమణి గారు అద్భుతంగా చేశారు. నిజంగా ఆమెది చాలా ఎక్సలెంట్ జాబ్. చిన్నపిల్లాడు కూడా బాగా కష్టపడ్డాడు. ప్రతి ఒక్కరూ కూడా చాలా అంకితభావంతో పనిచేశారు. అందరి టీమ్ వర్క్ కారణంగానే ఈ సినిమా ఇంతగా రీచ్ అయింది. ఈ సినిమా థియేటర్లకు వస్తే బాగుండేదని అందరికీ ఉంది. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల కారణంగా ఓటీటీ ద్వారా వచ్చింది. ఈ సినిమా ఇంత పెద్ద హిట్ అయినందుకు .. అటువంటి ఒక సినిమాలో నేను భాగస్వామిని అయినందుకు నాకు చాలా సంతోషంగా అనిపించింది" అని చెప్పుకొచ్చారు.

# నేను ఇండియన్ హీరోయిన్ లా ఉండాలనుకుంటున్నా



హాట్ బ్యూటీ పూజా హెగ్డే టాలీవుడ్ లో స్టార్ డమ్ దక్కించుకుని మెల్లగా ఇతర భాషల్లో కూడా ప్రస్తుతం బిజీ అవుతోంది. తెలుగు లోనే ఈమెకు మొదట కమర్షియల్ సక్సెస్ దక్కింది. అంతకు ముందు ఈమె హిందీలో నటించినా ఇతర భాషల్లో నటించినా కూడా సక్సెస్ లు దక్కింది లేదు. తెలుగు లో డీజే తో ఈమె కెరీర్ టర్న్ అయ్యింది. అప్పటి నుండి వరుసగా తెలుగు లో భారీ చిత్రాల్లో.. సూపర్ స్టార్ లకు జోడీగా నటిస్తూ దూసుకు పోతుంది. తెలుగు వచ్చిన స్టార్ డమ్ తో ఈమె ఇతర భాషల్లో కూడా ఆఫర్లు దక్కించుకుంటూ ఉంది. ప్రస్తుతం ఈమె తెలుగులో మాత్రమే కాకుండా తమిళం మరియు హిందీల్లో కూడా వరుసగా సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే.తాజాగా ఈమె ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించింది. తెలుగు ప్రేక్షకులు నన్ను వారి సొంత చేసుకున్నారు. తెలుగు లో నాకు వచ్చిన అవకాశాల పట్ల నేను చాలా సంతృప్తిగా ఉన్నాను. తెలుగులోనే కాకుండా నేను ఇతర భాషల్లో కూడా ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేయాలని కోరుకుంటున్నాను. నేను ఒక భాష హీరోయిన్ గా కాకుండా ఇండియన్ హీరోయిన్ గా పేరు దక్కించుకోవాలని కోరుకుంటున్నాను. ప్రతి భాష ప్రేక్షకులు నన్ను చూడాలి.. నా సినిమాలను ఆధరించాలి అనేది నా కోరిక అంటూ చెప్పుకొచ్చింది. పాన్ ఇండియా సినిమాలను ఎక్కువగా చేస్తూ ఇండియన్ హీరోయిన్ పూజా హెగ్డే అనిపించుకోవాలనేది నా కోరిక అన్నట్లుగా పేర్కొంది.ఒక్క భాషకు పరిమితం అవ్వకూడదు అని ప్రతి ఒక్క హీరోయిన్ కూడా అనుకుంటారు. పూజా హెగ్డే కూడా అన్ని భాషల్లో నటించాలని అనుకోవడం సహజమైన విషయం. హీరోయిన్ గా ప్రస్తుతం పూజా హెగ్డే తెలుగు.. తమిళం.. హిందీ భాషల్లో నటిస్తోంది. ఈమె సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను దక్కించుకుంటున్నాయి. ప్రభాస్ తో ఈమె నటించిన రాధే శ్యామ్ తో పాన్ ఇండియా స్టార్ గా పూజా కు గుర్తింపు రావడం ఖాయం అన్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల వారు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా విజయ్ తో చేస్తున్న తమిళ సినిమా.. హిందీలో సల్మాన్ చేయబోతున్న హిందీ సినిమా కూడా పూజా హెగ్డే ఆమె కోరికను తీర్చుతాయని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో మంది హీరోయిన్స్ ఉన్నా ఇండియన్ హీరోయిన్స్ గా కొందరికి మాత్రమే గుర్తింపు దక్కుతుంది. ఇప్పుడు పూజా హెగ్డే కూడా ఇండియన్ హీరోయిన్ గా రాబోయే రోజుల్లో గుర్తింపు దక్కించుకుంటుందనే నమ్మకంను అభిమానులు వ్యక్తం చేస్తున్నారు.పూజా హెగ్డే తెలుగు లో చేసిన రాధే శ్యామ్ సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుండగా మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్ సినిమా ను త్వరలోనే విడుదల చేయబోతున్నారు. ఆచార్య లో కూడా కీలక పాత్రలో ఈమె కనిపించింది. ఆ సినిమా కూడా త్వరలో విడుదల అవ్వబోతుంది. ఇంకా పలు సినిమాలు కూడా చర్చల దశలో ఉన్నాయి. మొత్తానికి పూజా హెగ్డే సౌత్ తో పాటు అన్ని భాషల్లో కూడా బిజీ హీరోయిన్ గా దూసుకు పోతుంది.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com